
# కాళేశ్వరం జలాలకు లక్ష హారతి


2లో...

ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు
నాగారం నుండి పెన్‌పహాడ్
మండలం వరకు సాగు నీటి దినోత్సవ
నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం
ప్రత్యేక సమీక్షా సమావేశంలో
మంత్రి జగదీష్‌రెడ్డి


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 07, జూన్ 2023 16 పేజీలు







## అన్ని రంగాల్లో..

# అగ్ర భాగం

2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో పరిశ్రమల రంగం పరిగెడుతున్నదని, భారతదేశం గర్వపడే విధంగా తెలంగాణ రాష్ట్రం అఖండ విజయాలు సాధిస్తున్నదని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమం దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో రూ.150 కోట్లతో 106 ఎకరాలలో నిర్మించనున్న టాయ్ పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ సెంటర్లకు, 51 నూతన పరిశ్రమలను ప్రారంభోత్సవం చేశారు. పారిశ్రామికవాడలో రూపొందించిన ఉత్పత్తుల ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను మంత్రి తిలకించారు.

సీఎం
కేసిఆర్ నాయకత్వంలో
పరిగెడుతున్న పరిశ్రమల రంగం
రాష్ట్ర ఐటి మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్
అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ
మంత్రి కే.టి.రామారావు



## పప్పు ధాన్యాల

# ధరల భారం

వివరాలు 2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట
ధరల పెరుగుదల సామాన్యుల నడ్డి విరుస్తుంది. కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయని సంతోషిస్తున్న తరుణంలో కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ధరల పెరుగుదలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరో వైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం మోపుతున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని కూలీలు, కార్మికుల పరిస్థితి చెప్పనలవి కాకుండా ఉంది.

పెరిగిన వాడకం - తగ్గిన దిగుబడి
వంటల్లో పప్పు ధాన్యాలు అంతర్భాగం
ప్రోటీన్లతో నిండిన పప్పు ధాన్యాలు


2లో...

# అభివృద్ధి పథంలో పారిశ్రామిక రంగం

ప్రభాతవార్త, సూర్యాపేట
పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధికి కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సూర్యాపేట పరిధిలోని సువెన్ లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పారి శ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహించారు. పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి


2లో...

పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు

# అనుమతించవద్దు

గ్రూప్ I పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు
కల్పించాలి : జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
జూన్ 11న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిఎస్‌పిఎస్‌డి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై లైజన్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచనలు చేశారు. ఈ సందర్భంగా

# సహకారంలో స్వాహా

గరిడేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త
తీగలాగితే.. డొంకంతా కదులుతున్నట్లు.. కీతవారిగూడెం సహకార బ్యాంక్‌లో పేరుకుపోయిన అవినీతి చీడ కదులుతుంది. సోమవారం బ్యాంకులో 8లక్షల మాయమవ్వగా....దీనిపై వార్తలో ...దొంగతనమా...నిబ్బంది చేతివాటమా....?అనే శీర్షికన ప్రచురితమైన పాఠకులకు విధితమే...ఈవిషయంపై మంగళవారం బ్యాంకులో హుజుర్‌నగర్ సిఐ, సహకార సంఘం ఛైర్మన్ ముప్పారపు రామయ్య,సిఇవో లక్ష్మయ్య, ఇతర బ్యాంకు సిబ్బంది సమక్షంలో వివరాల సేకరణలో

కదులుతున్న అవినీతి చీడ
సహకార బ్యాంకులో డబ్బులాట
పోలీసుల సమక్షంలో
బ్యాంకులో గాలింపు
రూ.10 లక్షల నగదు లభ్యం


2లో...

# అన్ని రంగాలలో అగ్రభాగం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చుకుంటున్న ప్రజలందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 10వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఈ సందర్భంగా సంక్షేమా భివృద్ధి రంగాలలో తెలంగాణ రాష్ట్రం భారతదేశ ంలోనే అగ్రభాగాన ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతూల్యత అభివృద్ధి జరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకంగా ఆవిష్కరించబడిందని, 75 సంవత్సరాలలో ఏ రాష్ట్రంలో కూడా జరగని ఆసక్తికరమైన పనులు తెలంగాణలో జరుగుతున్నాయని, సెంటర్ ఫర్ సైన్స్ సంస్థ కొన్ని ప్రాదిపదికలపై తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని తన నివేదికలో పేర్కొందని అన్నారు. బిజినెస్ ర్యాకింగ్‌లో పరిశ్రమలకు సంబంధించిన సత్వర అనుమతులు ఇసుతనఆన్నమని తెలిపారు. టీఎస్ ఐపాస్ విధానం ద్వారా మొదటి రోజే పరిశ్రమలకు సంబంధించిన పనులు మొదలు పెట్టవచ్చుని స్వీయ ధృవీకరణ ద్వాఆర అనుమతిస్తామని చెప్పారు. 15 రోజులలో అనుమతులు ఇవ్వకపోతే 16వ రోజుల నుండి రోజుకు రూ. 1000 చొప్పున జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అమెరికాలో కూడా ఇలాంటి పాలసీ లేదని అమెరికన్ పారిశ్రామిక వేత్తలు తనతో అన్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని పాటిస్తున్నామని తెలిపారు. పర్యావరణం సంబంధించి 240 కోట్లు మొక్కులు నాటామని, రూ.5,13,000 ఎకరాల కొత్త అడవిని ఏర్పడిందని, 7.7 శాతం అడవి పెరిగిందని, ఇది ముఖ్యమంత్రి ఘనతేనని, పర్యావరణ పట్ల ఆయనకు ఉన్న ముందే చూపే దీనికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ జనాభా మూడు శాతం ఉన్నా కూడా జాతీయ పంచాయతీ అవార్డులలో మాత్రం 30 శాతం సాధించి పల్లె ప్రగతి ద్వారా గ్రామసీమలను అభివృద్ధి పరిచామని అన్నారు. అలాగే పట్టణ ప్రగతిలో స్వచ్ఛసర్వేక్షన్ అవార్డులు కూడా తెలంగాణ సొంతం చేసుకున్న దని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా జరుగుతున్నాయని, పెన్షన్ దారులు, పారిశ్రామికవేత్తలు సమాంతరంగా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ రోజే తెలంగాణనే దేశానికి పాఠాలు నేర్పుతుందని, రజనీకాంత్ హైద్రాబాద్‌ను చూస్తే న్యూయార్క్ లాగా ఉందని ప్రశంసించడమే కాకుండా ఇందుకు కారణమని అన్నారు. పక్కనే ఉన్న గుజరాత్‌లో పవర్ హాలీడే ఉందని అన్నారు. మనం 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేసి పర్యావరణ హితం కోసం పాటుపడుతున్నామని గ్రీన్ బడ్జెట్‌చట్టంలో ప్రతిపాదించాలని అన్నారు. గత 66 ఏళ్ళలో జరిగిన ఈ పని ఈ తొమ్మిదేళ్ళలోనే ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణలో జరిగిందని, అమెరికా ఇంజనీర్లు సైతం కాళేశ్వరం ప్రాజెక్టుపై అభినందించడం జరిగిందని, 1850 ఎకరాల దండు మల్కాపురం పారిశ్రామిక సమూహంలో తాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయ, ఐటీ ఉత్పత్తులలో ముందున్నామని అన్నారు. 68 మెట్రిక్ టన్నుల వరిధాన్యం నుండి ఈ రోజు మూడున్నర కోట్ల మెట్రిక్ వరి ధాన్యం పండించే స్థితికి ఎదిగామని, ఇది అతిపెద్ద విజయమని అన్నారు. తెలంగాణ రాక ముందు ఎలా ఉందో .. ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో పరిశీలింఇ ఆలోచించాలని, ఏ రంగంలో అయినా తెలంగాణ తీసిపోదని ఈ సందర్భంగగా అన్నారు. భారతదేశం గర్వపడే విధంగా అఖండ విజయం తెలంగాణ సాధిచిందని అన్నారు. మునుగోడు, చౌటుప్పలు పరిసర ప్రాంతాల స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, దండు మల్కాపూర్ పారిశ్రామిక పార్క్‌లో ఏర్పాటు చేసిన స్కిల్ బిల్డింగ్ సెంటర్‌లో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలియజేస్తూ ప్రభుత్వం అందించే రాయితీలను అందిపుచ్చుకుని పరిశ్రమలు ఎదగాలని, ఉపాధి అవకాశాలు పెంచాలని, తద్వారా సమాజాభి వృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నరసింహారెడ్డి, కోటిరెడ్డి, శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పైళ్ళ శేఖర్‌రెడ్డి, గాధరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి జయేశ్ రంజన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టీఎస్ ఐఐసీ చైర్మన్ బాలమల్లు, రాష్ట్ర గీత కార్మిక సొసైటీ చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ థివారీ, టీఐఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పారిశ్రామిక చేనేత రంగాలకు చెందిన వారికి ఈ సందర్భంగా అవార్డులను బహూకరించారు.

# కాళేశ్వరం జలాలకు లక్ష హారతి

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు సాగు నీటి దినోత్సవాన్ని లక్ష హారతి పేరుతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్దం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినూత్నంగా సాగు నీటి దినోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాగారం మండలం ఈటూరు నుండి పెన్‌పహాడ్ మండలం రావిచెరువు వరకు 68 కిలోమీటర్ల దూరం కాలువల వెంట కాళేశ్వరం జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కాళేశ్వరం జలాలతో తొలిసారిగా లబ్ది పొందిన సూర్యాపేట జిల్లా రైతాంగం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుకునేందుకు గాను ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నేడు మద్యాహ్నం 12 గంటలకు కాళేశ్వరం జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఏడు మండలాలకు చెందిన 126 గ్రామాల ప్రజలను భాగస్వామ్యం చేయనున్నారు. ప్రతి అర కిలోమీటర్‌కు ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. 280 మంది ప్రత్యేక అధికారుల బృందం పర్యవేక్షణలో భోజనాల ఏర్పాట్లు చేస్తున్నారు. అడుగడుగునా వైద్య బృందాలు, భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఉంటుంది. నేటి ఉదయం నుండే భోజనశాలలు అందుబాటులో ఉంటాయి. సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొంటారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. ఇప్పటికే బతుకమ్మ, బోనాలు, మంగళవాయిద్యాలతో ఊరూ వాడా కదిలేలా కాళేశ్వరం జలాలతో లబ్ది పొందిన రైతాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, నీటి పారుదల అధికారి రమేష్‌బాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో పారిశ్రామిక రంగం

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం పరిశ్రమలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. ప్రపంచంలో అన్ని రంగాల్లో తెలంగాణ పోటీ పడుతుందన్నారు. టీఎస్ ఐ పాస్ ద్వారా పారిశ్రామికంగా ప్రగతి సాధిస్తుందన్నారు. నూతన పారిశ్రామిక విధానంతో పరిశ్రమలకు అధునాతన మౌలిక సదుపాయాలు కలిగాయన్నారు. టీఎస్ ఐ పాస్ ద్వారా సింగిల్ విండో ఏర్పాటు చేసి నెల రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులు జారీ చేస్తుందని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని, అపరిష్కృత ంగా ఉన్న భూ సమస్యలు ధరణితో పరిష్కరించబడ్డా యన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో యువత కు ఎన్నో ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఈడీ గఫార్, సుధాకర్ పివిసి చైర్మన్ మీలా మహదేవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమా నర స్రయ్య, మీ సేవా జిల్లా అధ్య క్షుడు శ్రీకాంత్, సువెన్ ఫార్మా వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, టిజె రాయుడు, వెంకట్‌రెడ్డి,పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించవద్దు

కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదిన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్‌కు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 51 కేంద్రాలో 16059 మంది అభ్యర్థులకు పరీక్ష రాస్తున్నారని అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్‌లు, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో కేటాయించిన సిబ్బందికి ఐడి కార్ట్‌లు జారీ చేయాలని, ఎవరికి కేటాయించిన విధులు వారే నిర్వర్తించాలని అన్నారు. పరీక్ష సమయానికి ఉదయం 10.15 గంటలలోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు చెప్పులు దరించి రావాలని, షూస్ వేసుకొని రావద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్ నిర్వహించాలని విద్యుత్‌శాఖ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైన ఒరిజిన్ గుర్తింపు కార్డును పాన్‌కార్డు మినహా వెంటతీసుకొని రావాలని సూచించారు. టిఎస్‌పిఎస్‌సి నియమనిబంధనలు ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, లైసన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పప్పు ధాన్యాల ధరల భారం

రోజు కూలీకి పోతే రూ. 400-500 ఇస్తారు. ఒక రోజు పని దొరికితే మరో రోజు దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు పేదలను వస్తులండే స్థితికి తీసుకువస్తున్నాయి. ధరలు పెరిగినప్పుడల్లా సామాన్య ప్రజలే ఆర్థిక భారం మోస్తున్నారు. భగవంతుడు మానవ జన్మను ఇచ్చినందుకు బతుకు జీవుడా అంటూ బతుకు బండి లాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులును అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు. ఉన్నట్లుండి పప్పులు, పల్లీల ధరలు కొండెక్కడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వంట నూనెల ధరలు తగ్గాయనుకుంటున్న తరుణంలో పప్పులు, పల్లీల ధరలు పెరగడం మరింత భారమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం రిటైల్ మార్కెట్‌లో కిలో కిందిపప్పు రూ. 120 ఉండగా ప్రస్తుతం రూ. 140కు పెరిగింది. మినపగుండ్ల ధర రూ. 120 నుండి 130కు, ఎర్రపప్పు రూ. 70 నుండి 100కు చేరింది. వేరుశెనగ కిలో రూ. 90 నుండి 120 వరకు పెరిగింది. సూపర్ మార్కెట్లు, ఆన్‌లైన్ షాపింగ్‌ల ద్వారా ప్యాకేజ్డ్ కందిపప్పు ధరలు కూడా పెరిగాయి. పప్పుల ధరలతో పాటు వేరుశెనగ నూనె ధర సైతం పెరిగింది. కొన్ని చోట్ల పప్పులు దొరకని పరిస్థితి ఏర్పడింది. పప్పు ధాన్యాల దిగుబడి తగ్గడం కారణంగానే ధరలు పెరిగాయంటున్నారు. దీంతో పప్పు ధాన్యాలు సరిపడా అందుబాటులో ఉండడం లేదు. పప్పు ధాన్యాల పంటల సాగు తగ్గడం మరో కారణంగా చెబుతున్నారు. పప్పు ధాన్యాలు సాగు చేయాలంటే శ్రమతో కూడుకున్నది. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. దీంతో పప్పు ధాన్యాల పంటల సాగు తగ్గి దిగుబడి తగ్గిపోయి పప్పుల కొరత ఏర్పడుతుంది. ఫలితంగా పప్పుల ధరలకు రెక్కలు వచ్చాయి. ధరలను నియంత్రించడంలో పాలకులు కూడా ఏమీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పప్పు ధాన్యాల దిగుబడిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించాలంటున్నారు. భారతీయ వంటకాల్లో పప్పు ధాన్యాలు అంతర్భాగం. ఆరోగ్యపరమైన భోజనంలో కీలకం. పప్పు మంచి నాణ్యమైన ప్లాంట్ ప్రోటీన్‌తో నిండి ఉంటుంది. పోషక ప్రొఫైల్ కలిగి ఉంది. కంది పప్పును సాధారణంగా పప్పు, సాంబార్ రసం, సూప్, దాల్ హల్వా తయారు చేయడంలో ఉపయోగిస్తారు. కందిపప్పులో బి విటమిన్లు ఉంటాయి. ఇనుము నిల్వను కంది పప్పు పెంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను పెంచుతుంది. ఎన్నో ప్రయోజనాలు కలిగిన కందిపప్పు ధర పెరగడంతో పప్పు ధాన్యాలకు దూరం కావాల్సి వస్తుంది. వేరుశెనగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వేరుశెనగలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వేరుశెనగలో ఆలివ్ ఆయిల్‌లో ఉండే ఓలిక్ యాసిడ్ ఉంటుంది. శరీరంలోని కణాలకు నష్టం కలగకుండా చూస్తుంది. వేరుశెనగను వాడడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. ప్రజలకు మంచి ప్రయోజనాలను కలిగిస్తున్న వేరుశెనగ కందిపప్పు తదితర పప్పు ధాన్యాల ధరలు పెరగడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. పెరిగిన ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సహకారంలో స్వాహా

భాగం గా వెతుకుతుండగా ఊహించనివిధంగా 10లక్షల నగదు దొరికినట్లు సమాచారం, వీటిలో ఒక దగ్గర 8లక్షలు, మరోచోట లక్షా68వేలు, ఇంకొకచోట 8వేలు ఇలా అనేకచోట్ల డబ్బులు దొరకటంతో అందరు ఒకింత ఆశ్చర్యానికి గురైనట్లు తెలిసింది. ఈడబ్బుల విషయంపై సంబంధిత క్యాషియర్‌ను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు సమాచారం. లాకర్లో ఉండాల్సిన డబ్బులు బ్యాంకులో అనేకచోట్ల ఎవరు పెట్టారు....కావాలని దాచిపెట్టారా... లేదా ఎవరులేని సమయంలో మాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారా అనేవిషయం తేలాల్సివుంది. ఇదంతా చూస్తే అసలు బ్యాంకులో దొంగతనం జరిగిందా లేక సిబ్బందే చేతికి పనిచెప్పారా అనే సందేహాలు బలంగా తలెత్తుతున్నాయి...నిన్న 8లక్షలు మాయం కావటమే కాక, మరో 10లక్షల దొరకటంపై పలు అనుమానాలకు తావిస్తుంది. నిజంగానే దొంగతనం జరిగిందా... సిబ్బందే అలా దొంగతనం జరిగినట్లు సృష్టించారా అన్న అనుమానాలకు ఎక్కడపడితే అక్కడ దొరికిన డబ్బులు బలం చేకూ ర్చుతుంది. ఒకవేళ సిబ్బంది బ్యాంకులోని లొసుగులు ఆధారం చేసుకుని దొంగతనం అనే ఆట ఆడి డబ్బులు మాయం చేశారా....ఇలా చేస్తే ఇది ఎంత కాలం నుంచి జరుగుతుందోనన్న అనుమానాలు వస్తున్నాయి. రైతులకు సంబంధించిన సహకార బ్యాంకులో ఇంత జరుగుతున్నా పట్టించుకునే వారే లేరా....రికార్డులు, డైలీ షీట్లు చూసేవారే లేరా....ఏడాది ఒకసారి నిర్వహించే ఆడిటింగ్‌లో కూడా దొరకకుండా బ్యాంకు డబ్బులను వినియోగిస్తున్నారంటే ఒకింత ఆశ్చర్యం కలుగు తుంది. బ్యాంకులో బీరవాల కింద, మామూలు చెక్క బల్లాలకు ఉండే సొరగులలో, ఇలా ఎక్కడపడితే అక్కడ డబ్బులు దొరకటం అనేది బ్యాంకు అధికారుల నిర్ల క్ష్యానికి పరాకాష్ట. ఇది ఇలా ఉండగా బ్యాంకులో 8లక్షలు మాయం కావటం పోలీసులు రావటంతో బ్యాంకుకు సంబంధించిన కొంతమంది సిబ్బంది స్థానికంగా ఉన్న ఒక అధికార ప్రజాప్రతినిధిని కలిసి ఎలాగైన ఈఊబి నుంచి రక్షించాలని కోరినట్లు సమాచారం. అవసరమయితే సిబ్బందే మాయమైన 8లక్షలు తెచ్చి బ్యాంకులోనే దొరికినట్లుగా చెప్పి ఈతతంగానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని సదరు ప్రజాప్రతినిధిని కోరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే సంబంధిత ప్రజాప్రతినిధి అనుకూలంగా స్పందించలేదని తెలిసింది. దీంతో మళ్లి కథ అడ్డం తిరిగింది..అందులో మంగళవారం 10లక్షలు దొరకటంతో సిబ్బంది చేతులు కాలినట్లయ్యింది. సమాధానాలు కూడా సరిగ్గా లేకపోవడంతో పోలీసులు ఈవిషయంపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం. అంతేకాక పోలీసులు ఈబాగోతంపై ఒక నిర్దారణకు వచ్చినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం కీతవారిగూడెంలో పనిచేస్తున్న సిబ్బందిలో ఒకరు స్థానిక గ్రామపంచాయతీలో కూడా ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది. ఒకే వ్యక్తి బ్యాంకులో, గ్రామపంచాయతీలో ఉద్యోగం చేస్తు విధులు నిర్వహిస్తున్నట్లు బయల్పడింది. ఇదంతా చూస్తే అసలు కీతవారిగూడం సహకార బ్యాంకులో ఏం జరుగుతుంది...ఏదో జరుగుతుంది అని ఎక్కడ చూసినా రైతులు, గ్రామస్తులు ఇదేవిషయంపై చర్చించుకోవడం కనిపించింది. జరిగిన సంఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు బయల్పడే అవకాశం ఉంది.

# సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు

**కోదాడ రూరల్, జూన్ 6 ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో మోతె మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి శ్రీనివాస్‌తో పాటు గోగుల వెంకన్న బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతో పాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందన్నారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. 2001, ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మరో ప్రస్థానానికి నాంది పలికారన్నారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్య మంత్రి కెసిఆర్ విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం




చుట్టారన్నారు. బంగారు తెలంగాణ సాధన క్రమంలో ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సీఎం కెసిఆర్ అవిరామ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి భాస్కర్‌రావు, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే ఉత్తమ్ చిల్లర రాజకీయాలు

**కోదాడ రూరల్, జూన్ 6 ప్రభాతవార్త**

రాజకీయ లబ్ది కోసమే ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని ఎంపిపి చింత కవిత రాధారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండలో ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని ఎంపి ఉత్తమ్ చేసిన ఆరోపణలను ఆమె ఖండించారు. దళిత బంధు భాదితులకు డబ్బులు ఇచ్చి మీడియా సమావేశం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. మీడియా ముందు వారు చెప్పినవన్నీ అవాస్తవాలు అన్నారు. గతంలో ఇసుక, మద్యం మాఫియా, కోదాడలో క్లబ్‌లు నడిపింది ఎంపి



ఉత్తమ్ కాదా అని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో చేసిన అవినీతి అంతా ఇంతా కాదని దుయ్యబట్టారు. దళితబంధులో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వ్యక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకుంటా అని సవాలు విసిరారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎదుర్కోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. వీరికి మద్దతుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చరిత్ర హీనుడిలా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత భార్యకు టిక్కెట్ ఇప్పించలేని ఉత్తమ్ నియోజకవర్గం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**కోదాడ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 11న వలిగొండలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి యాతాకుల రాజన్న మాదిగలు పేర్కొన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం ముందు మహాసభ కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 11న వలిగొండ మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో సంఘ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల



భాద్యులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యలమర్తి రాము, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, బొడ్డు కుటుంబరావు, పంది వెంకటి, జినక కుమార్, బత్తిని శ్రీనివాస్, సూరి, బెల్లంకొండ పిచ్చయ్య, ఒంగూరి శ్రీరాములు, పోలంపల్లి వెంకటేష్, రెమిడాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**అనంతగిరి, జూన్ 6 ప్రభాతవార్త**




ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు నందిపాటి సుధాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, పౌష్టికాహారంతో పాటు నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హమీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లల గుర్తింపు

**నడిగూడెం, జూన్ 6 ప్రభాతవార్త**

బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో మంగళవారం ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బడి ఈడు పిల్లలను గుర్తించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. నినాదాలు చేస్తూ గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, శ్రీలత, ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దళిత, వికలాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**అనంతగిరి, జూన్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన దళిత, వికలాంగులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భాదితులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాల క్రితం గ్రామంలో దళిత వికలాంగుల కోసం ప్రభుత్వం 11.92 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. అందులో 10,92 ఎకరాల వరకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, మిగతా ఎకరం భూమి సర్వే నెంబర్ 199లో మిగిలి ఉన్నందున అందులో అర్హులైన దళిత, వికలాంగులైన తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడిపూరి లక్ష్మి, చిప్పల కనకమ్మ, గూడపూరి మోహన్ రావు, గల్లా పద్మ, వేమూరి రేష్మ, దాసరి సఫారాణి, బొడ్డుపల్లి సంపతి, శ్రీనివాసరావు, సుధాకర్, మాతంగి వజ్రమ్మ, మేళ్లచెరువు యేసుపాదం, గూడపూరి కళ్యాణరావు, గరిడేపల్లి వెంకన్న, షేక్ హుస్సేన్‌భీ, జితిన్, గోపయ్య, లక్ష్మి, కాంపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తిదారులు ఆర్ధిక సాయం కోసం ధరఖాస్తులు చేసుకోవాలి

**అనంతగిరి, జూన్ 6 ప్రభాతవార్త**



మండలంలోని వెనుకబడిన తరగతుల్లో కుల వృత్తులైన రజక, నాయిబ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, శాలివాహన కులాల వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్ధిక సహాయం కోసం నేటి నుండి మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, తెల్ల రేషన్ కార్డు, పాస్ ఫోటోలతో ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

# కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు

**నడిగూడెం, జూన్ 6 ప్రభాతవార్త**



మండలంలోని రామాపురం గ్రామ ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 13-బి కొమరబండ మేజర్ కాలువకు అనుబంధంగా ఉన్న కాలువ రామాపురం గ్రామం మీదుగా నిర్మించారు. కాలువపై ఉన్న రోడ్డుకు ఇరువైపులా కల్వర్టును నిర్మించగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కల్వర్టుకు ఇరువైపులా ఇనుప తడకలు విరిగిపోయాయి. సింగిల్ రోడ్డు కావడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపినా కాలువలో పడిపోయే ప్రమాదం లేకపోలేదు. ఈ క్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అధికారులకు విన్నవించారు. నిధులు మంజూరు కావడంతో కొద్ది రోజులుగా పనులు కొనసాగుతున్నాయి. కల్వర్టును విస్తరించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో పనులు పూర్తి అయితే రాకపోకలకు ఇబ్బంది తొలుగుతుంది.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, జూన్ 6 ప్రభాతవార్త**

ఈ నెల 10వ తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ లోకేష్ యాదవ్ తెలిపారు. రాజీ పడదగిన కేసులను లోక్‌అదాలత్‌లో ఇరువర్గాలు రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్‌లో యాక్సిడెంట్, ఫైటింగ్, చీటింగ్ కేసులతో పాటు చిట్‌ఫండ్ కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, చిన్న చిన్న దొంగతనం కేసులతో పాటు అక్రమ రవాణా, పేకాట, లాక్‌డౌన్, ట్రాఫిక్ ఉల్లంఘన, గుట్కా తదితర కేసులు రాజీ చేసుకోవచ్చున్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, జూన్ 6 (ప్రభాతవార్త)*

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చౌకధరల దుకాణాల డీలర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యమైనందున పటిష్ట పరచా లన్నారు. నిత్యావసర వస్తువులన్నీ సరఫరా చేయాలని కోరారు. డీలర్ల న్యాయమైన డిమాండ్లన్నీ పరిష్కరించి వారు చేస్తున్న నిరవధిక సమ్మెను నిలుపుదల చేయాలన్నారు. గౌరవ వేతనం ఇవ్వాలని, కమీషన్ పెంచాలని కోరారు. వారు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు ప్రకటిస్తుందన్నారు.

## గ్రామపంచాయితీ కార్మిక సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయాలి

*మునగాల, జూన్ 6 (ప్రభాతవార్త)*



తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగే సమావేశానికి గ్రామపంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామపంచాయితీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ నెల 21 నుండి గ్రామపంచాయితీ కార్మికుల జెఏసి సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉండాలని, కార్మిక సంఘాల జెఏసి, సిఐటియు, ఎఐట యుసి, టిజికెబియు, ఐఎఫ్‌టియు సంఘాల పిలుపులో భాగంగా జరిగే సమావేశానికి జెఏసి సంఘాల రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు. ఈ సమావేశంలో జిపి వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు మామిడి వెంకన్న, రాంపంగు సుందరయ్య, బచ్చలకూర నాగేంద్ర, బచ్చలకూర సాయిలు, యంగలి పాపయ్య, పార్వతి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 6 (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో నవత ట్రాన్స్‌పోర్టు పక్కన గల అంగన్‌వాడీ సెంటర్‌లో బడిబాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ నిర్మించే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సారధ్యంలో అంగన్‌వాడీ సెంటర్లను ప్రోత్స హిస్తున్నారన్నారు. నాలుగు సంవత్సరాల్లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఎదుగుదలకు తోడ్పడుతున్నారన్నారు. గర్భిణీలకు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్నందున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, అంగన్‌వాడీ టీచర్ మల్లీశ్వరి, త్రివేణి, సంగీత, సంధ్య, ఉమామహేశ్వరి, పద్మ, మనస్విని, జ్యోతి, హేమలత, కుక్కడపు భిక్షం, కళ్యాణ్, చిన్నారులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజా గర్జనకు పెద్ద ఎత్తున తరలాలి: బెజవాడ

*సూర్యాపేట రూరల్, జూన్ 6 (ప్రభాతవార్త)*




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో ఛలో కొత్తగూడెం బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సంపదను కొల్లగొడుతుందన్నారు. రెండవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో రైతులకు సంబంధించి మూడు చట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచిందన్నారు. దేశ చరిత్రలోనే పరిశ్రమల కొరకు అనేక ఉద్యమాలు చేసిన ఘనత సిపిఐదేనన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని నిర్వహిస్తున్న ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్, నరేష్, ఏడెల్లి శ్రీకాంత్, తాళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

*అనంతగిరి, జూన్ 6 (ప్రభాతవార్త)*



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గరిడేపల్లి మురళి మాట్లా డుతూ మీడియా రంగంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులు అద్దె ఇళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజాసేవలో నిమగ్నమవుతున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు అనంతగిరి మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సత్వరమే స్పందించిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ స్థానిక తహసీల్దార్‌కు చరవాణి ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు భూ పరిశీలన చేసి త్వరితగతిన పట్టాలు వచ్చే విధంగా చొరవ చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, రాము, సతీష్‌నాయక్, సతీష్, రాంబాబు. సాయితేజ, రాంబాబు, నరేష్, రవి, గూడపూరి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ టౌన్, జూన్ 6 (ప్రభాతవార్త)*



రైతులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని పిఎసిఎస్ ఛైర్మన్ ఆవుల రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో రైతులకు రాయితీపై దీర్ఘకాలిక రుణాలు, గేదెలు, గొర్రెలకు రూ. 52 లక్షల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతులకు రుణాలు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పట్ల ఉన్న ప్రేమను గుర్తు చేసుకుంటూ ఎటువంటి అవరోధాలు లేకుండా పిఏసిఎస్‌లకు అడిగిన వెంటనే కోట్ల రూపాయలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతమై తిరిగి సకాలంలో సంఘానికి చెల్లిస్తూ సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అదే విధంగా కోదాడ పిఏసిఎస్ పరిధిలో రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్ గుండపునేని ప్రభాకర్‌రావు, ఆడిటర్ ఆఫీసర్ రవి, సీఈవో మంద వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

*మునగాల, జూన్ 6 (ప్రభాతవార్త)*



సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసి సుమారు 10 నెలలు కావస్తున్నా నిర్మాణ పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన రణబోతు వీరారెడ్డి విమర్శిస్తున్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలోని 2వ వార్డు గ్రామపంచాయితీ కార్యాలయం ఎదురు వీధిలో గత 10 నెలల క్రితం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన విషయం తెలిసిందే. గత 10 నెలలుగా సంబంధిత అధికారులు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో వార్డు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులను అడిగితే ఎటువంటి సమాధానం చెప్పడం లేదన్నారు. వీధి మొత్తం గుంతలమయం కావడంతో ఇటీవల మినరల్ వాటర్ ఆటో ఫల్టీ కొట్టిందని ఆయన తెలిపారు. ప్రమాదాలు చోటుచేసుకుని ఆస్తి, ప్రాణనష్టం సంభవించక ముందే సీసీ రోడ్డు నిర్మించి ఇబ్బందులు తీర్చాలని ఆయన కోరుతున్నారు.

## సూర్యాపేట అభివృద్ధిపై డాక్యుమెంటరీ ప్రారంభం

*సూర్యాపేట టౌన్, జూన్ 6 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2014–23 వరకు సూర్యాపేట పట్టణంలో జరిగిన అభివృద్ధిపై రూపొందించిన డాక్యుమెంటరీని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, సద్దుల చెరువు, కొత్త బస్టాండ్, పిఎస్ఆర్ సెంటర్, రాజీవ్‌నగర్‌లలో ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి షోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ముందు ఇప్పుడు ఉన్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. సూర్యాపేట అభివృద్ధికి తొమ్మిది సంవత్సరాలలో మంత్రి జగదీష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, ఇఇజికెడి ప్రసాద్, కౌన్సిలర్లు ఎస్‌కె తాహేర్, వల్దాస్ సౌమ్య జానీ, డిఇ సత్యారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శివరాం, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

*శాలిగౌరారం 06 (ప్రభాతవార్త)*



కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాదారం కలాన్ గ్రామానికి చెందిన మట్టిపెల్లి శంకర్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులు జానమ్మకు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీహాల్ రూ.40 లక్షలతో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మామిడి తేజస్విని, పిఏసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పిటిసి ఎర్ర రణీలా, మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు, వైస్ ఎంపిపి కందుల అనిత, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, కట్ట వెంకటరెడ్డి, నూకల కిరణ్ యాదవ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఈతకెళ్లి బాలిక మృతి

*నూతనకల్ 06 (ప్రభాతవార్త)*



ఈత నేర్చుకోవడానికి వెళ్లి బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాచనపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మట్టిపెల్లి నందిని(12) స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని పాలేరు వాగులో ఈత నేర్చుకోవడానికి వెళ్లింది. ఈ సందర్భంగా తాము ఈత నేర్చుకోవడానికి వాటర్ క్యాన్ కట్టుకోని ఈత కొడుతున్న సమయంలో ఆకస్మాత్తుగా క్యాన్ ఊడిపోవడంతో ప్రమాదవశాత్తు నీట మునగడంతో స్నేహితులు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో తెలపడంతో అప్పటికే నీట మునిగిన బాలిక మృతి చెందడం జరిగిందని తెలిపారు. గతంలో బాలిక తండ్రి వెంకన్న మృతి చెందాడు. కుమార్తెను కోల్పోయిన తల్లి చెల్లిని కోల్పోయిన అక్క రోధనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పుష్పలత శంకర్

*నార్కట్‌పల్లి, జూన్ 6 (ప్రభాతవార్త)*



యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోశిక బీరప్ప మంగళవారం తెల్లవారు ఝామున అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలుసు కున్న గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఎవరు మృతి చెందినా వారికి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అంద జేస్తున్న ఆమెకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ గౌడ్‌కి సన్మానం

*కేతేపల్లి, జూన్ 6, (ప్రభాతవార్త):*

కేతేపల్లి మండల పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ గౌడ్‌ని మాజీ శివాలయం చైర్మన్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గునుగుంట్ల సత్యనారాయణగౌడ్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి సతీష్, మట్టిపల్లి నాగరాజు యాదవ్, పోకల సైదులు, మండల జనార్ధన్, తిరుగుడు సైదులు, వీరస్వామి, అరుణ్ సన్మానించారు.

## బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి





.....నేనావత్ కిషన్ నాయక్

*దేవరకొండ,6జూన్,(ప్రభాతవార్త):*

దేవరకొండ నియోజకవర్గంలో నేటి నుండి 10వ తేదీవరకు కొనసాగే సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్, టిపిసిసి మెంబర్ నేనావత్ కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పడమటిపల్లి గ్రామంలో శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించారు ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పనులు పూర్తి చేస్తానని హామి ఇచ్చిన కెసిఆర్ మాట తప్పారని విమ ర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పులపాలు చేశారని దుయ్య బట్టారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని అన్నారు. దళిత సిఎం, దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, కెజి టూ పిజి హామీలను నెరవేర్చని సిఎం కెసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకు గ్యాస్, నిరుపేదలకు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని, అరాచకాలను ప్రజలకు వివరించడానికి దేవరకొండ నియోజకవర్గానికి వస్తున్న బట్టి విక్రమార్క పాదయాత్ర చందంపేట మండలం తెల్దేవరపల్లి పరిధిలోని నక్కల గండి ప్రాజెక్టునుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడురోజుల పాటు దేవరకొండ నియోజక వర్గంలో పీపుల్స్ మార్చ్ కొనసాగుతుందని , నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాదయాత్రలో పాల్గొని విజయ వంతం చేయాలని కిషన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యా నాయక్, ఎండి ఇమ్రాన్, నేనావత్‌కుమార్ నాయక్, శ్రీధర్‌సింగ్, నాగరాజు, జైపాల్ నాయక్, జరుపుల బాలు, ఆంగోతు రమేష్, చిత్రం రమేష్,అంకురి మల్లేష్, కాజా , రాజా నాయక్, బాలాజీ , సర్పంచులు,ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థి సంఘం నాయకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదే : ఎమ్మెల్సీ

*శాలిగౌరారం 06 (ప్రభాతవార్త)*



ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. తెలంగాణ పౌర సంపద వేదిక నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో మంగళవారం ప్రభుత్వ బడులను ఎవరు కాపాడుకోవాలి, ప్రభుత్వ బడికి పిల్లలు ఎందుకు రావడం లేదు అనే అంశాలపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని లేనట్లయితే ప్రభుత్వ పాఠశాలలు మూతపడతాయని ప్రాశ్చాత్య దేశాలలో కూడా పాఠశాల విద్యారంగం 90 శాతం పైగా ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీలా, తెలంగాణ పౌర సంబంధాల వేదిక నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, సర్పంచ్ మామిడికాయల జయమ్మ, ఎంపిటిసి దాసరి ప్రమీల, మాజీ ఎంపిటిసి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సోమయ్య, రాంరెడ్డి, రవి, మాజీ కో ఆప్షన్ సభ్యులు దేవచిత్రం, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు యాకయ్య, జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, రాకేష్, శంకర్, రఫీ, జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు ధరఖాస్తులు చేసుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 6 (ప్రభాతవార్త)*

సిఎస్ఎటి-2024(సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్) యుపిఎస్‌సి ప్రవేశానికి గాను ఉచిత శిక్షణ కొరకు తెలంగాణ స్టేట్ షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో డిగ్రీ అర్హతతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన స్త్రీ, పురుషుల నుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి, స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ సిహెచ్. రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 6వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 3 లక్షల కంటే తక్కువగా ఉండాలన్నారు. ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు జూలై 9న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు హైద్రాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 040-23546552, 99891 29935 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బీరప్పకు నివాళి అర్పించిన రమేష్ గౌడ్

*నార్కట్‌పల్లి, జూన్ 6 (ప్రభాతవార్త)*



మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కోశిక బీరప్ప అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు గ్రామానికి చెందిన యువ నాయకుడు మాదగోని రమేష్ గౌడ్,మంగళవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట గ్రామ యువ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జూన్ 6 (ప్రభాతవార్త)*



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన ఒరుగంటి లింగయ్య మంగళవారం అనారోగ్యంతో అకాల మరణం చెందగా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.

## ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడిని అరికట్టాలి

*సూర్యాపేట రూరల్, జూన్ 6 (ప్రభాతవార్త)*

ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడిని అరికట్టాలని తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం జిల్లా కన్వీనర్ జె. నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడి కారణంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారన్నారు. నామమా త్రపు వసతులతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అరకొర వసతులతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయల్లో ఫీజులు వస్తున్నాయని, వెంటనే సంబంధిత శాఖ అధికారులు నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కెసిఆర్ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

మేళ్ళచెరువు జూన్ 6 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ పరిశ్రమ శ్రీనగర్‌కాలనీలోగల కమ్యూనిటీ హాల్‌లో జరిగిన హుజూర్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవముల సభలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, కెసిఆర్ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి అనేక రాయితీలు, అనేక సౌకర్యాలు కల్పిస్తూ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. భారతదేశంలోనే 24 గంటలు నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని, నిరంతరం 24 గంటల కరెంట్ సరఫరా వలన పరిశ్రమలకు ఉత్పత్తులు పెంచుకునేందుకు చాలా అనుకూలంగా ఉందని, కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్ సౌకర్యాలు కల్పించామని, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా రోడ్ల సౌకర్యాలు, నీటి సౌకర్యాలు, పరిశ్రమలకు కావలసిన అన్ని రకాల వసతులను, వనరులలను నూటికి నూరుశాతం కల్పిస్తున్నామన్నారు. పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, సిఎస్ఆర్ ఫండ్ ద్వారా స్థానిక గ్రామాలను నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టాలని, ఇక్కడ పరిశ్రమల సిఎస్ఆర్ ఫండ్ ద్వారా ఇక్కడ గ్రామాలు అభివృద్ధి చెందాలని కోరారు. పరిశ్రమలు అభివృద్ధి చెందేందుకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల సమావేశంలో పాల్గొన్న 14 పరిశ్రమల అధికారులు మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ సరఫరా వలన ఉత్పత్తులు పెరిగాయని, జనరేటర్ ఖర్చులు లేకుండా పోయాయని, పరిశ్రమలు అభివృద్ధి చెందాయని, కెసిఆర్, కెటిఆర్ విధానాల వలన పరిశ్రమల భవిష్యత్ ఉన్నతంగా ఉందని అన్నారు. ఈ సభలో స్థానిక సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ తిరుపతయ్య, డిపివో యాదయ్య, మై హోం యూనిట్ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, రేయిన్ జనరల్ మేనేజర్ గుర్రప్ప, డిజిఎం అంజయ్య, సువర్ణ కీర్తి సిమెంట్ రమేష్‌బాబు, జువారీ షేక్ కరీముల్లా, నాగార్జున సిమెంట్స్ సతీష్‌కుమార్, సాగర్ సిమెంట్స్ సుబ్రమణ్యం, మై హోం జిఎం డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, గుడిపూడి సుధాకర్‌రావుతోపాటు 14 పరిశ్రమలకు చెందిన అధికారులు, కళాకారుల బృందం, మై హోం సిమెంట్ ఉద్యోగులు, కార్మికులు, కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

# ఘనంగా సిలివేరు ప్రభాకర్ పుట్టిన రోజు వేడుకలు

నకిరేకల్,జూన్ 06, ప్రభాతవార్త:



నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్‌టియు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిలివేరు ప్రభాకర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మాజీ జెడ్పిటిసి సదానందం, బిఆర్ఎస్ నకిరేకల్ పట్టణ అధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, బిఆర్ఎస్ చందుపట్ల గ్రామ అధ్యక్షుడు వనం చంద్రారావు, మాజీ ఎంపిటిసి గోనె నరసింహారావు, శ్రీను, యోహోవ దాసు, చింత శ్రీను, తండు నాగరాజు, చెగోని నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధి శూన్యం ఇక్కడి యువత వలస పోయి పని చూసుకోవాల్సిందే: దైద రవీందర్

నకిరేకల్,జూన్ 06, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న పారిశ్రామిక అండ్ ఇండస్ట్రీయల్ ఉత్సవాలకు నకిరేకల్ నియోజకవర్గానికి వర్తించదన్నారు. నకిరేకల్ నియోజకవర్గ నేషనల్ హైవేపై విస్తరించి ఉన్నా ఇక్కడ పారిశ్రామిక అభివృద్ధి జరగలేదు. తెలంగాణ రాజధాని హైద్రాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న నకిరేకల్‌కు ఎలాంటి ఇండస్ట్రీ రాదు. నకిరేకల్ నిమ్మ మార్కెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెడతామని దానికి అతిగతిలేదు. నియోజకవర్గ నిరుద్యోగులకు ఇతర ప్రాంతాలకు వలస పోయి పని చూసుకోవాల్సిన దుస్థితి. అయినా ఇక్కడి పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నకిరేకల్‌లో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ డిమాండ్ చేశారు.

# రేయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్‌కు ఉత్తమ అవార్డ్

మేళ్ళచెరువు జూన్ 6 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్‌లో మంగళవారం జరిగిన దశాబ్ది ఉత్సవములు, హుజూర్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో జిల్లా పరిశ్రమల శాఖ తరపునుంచి రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ వారికి ఉత్తమ అవార్డ్‌ను పరిశ్రమ జనరల్ మేనేజర్ గుర్రప్పకు ఎమ్మెల్యే శానంపూడి చేతుల మీదుగా సత్కరించి మెమోంటోను, సర్టిఫికెట్‌ను అందజేశారు. రెయిన్ ఇండస్ట్రీయస్ వారు స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు, సిఎస్ఆర్ ఫండ్ ఎక్కువ నిధులు కేటాయించారని, గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అభినందించారు. స్థానిక గ్రామపురోహితులు కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మకు గుండె ఆపరేషన్ సందర్భంగా రూ. 2లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల అధికారి తిరపతయ్య, డిపివో యాదయ్య, అన్ని పరిశ్రమల అధికారులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

చిట్యాల, జూన్ 6 ప్రభాతవార్త



ఒడిశా రాష్ట్రంలో జరిగిన కోరమాండల్ రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణీకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ఘోర ప్రమాదంలో వందల మంది చనిపోవడం, వేలాది మంది క్షతగాత్రులు కావడం అత్యంత భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవడంలో లోపం కనబడుతుందని ఆమె విమర్శించారు. మరణించిన, గాయపడిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

# రెండవ రోజు కొనసాగిన రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక గృహాల వేలం

## ఈనెల 10 వరకు భౌతిక వేలం నిర్వహణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ 5వ విడత వేలంలో భాగంగా ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక నిర్మాణ గృహాలకు రెండవ రోజు వేలం నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన భౌతిక వేలంలో 2ఓపెన్ ప్లాట్‌లు భౌతిక వేలం ద్వారా విక్రయించారు. ఈరెండు ఓపెన్ ప్లాట్‌ల ద్వారా ప్రభుత్వానికి 36లక్షల 66 వేల రూపాయలు ఆదాయం సమకూరునట్లు తెలిపారు. ఈనెల 10వ తేది వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉదయాదిత్య భవన్‌లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్‌లకు పాక్షిక, నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహిస్తారు. ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణ పిడి రాజ్‌కుమార్, స్వగృహ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సయ్యద్ షఫియోద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి పాండు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో ఆట పాటల విద్య

చిట్యాల రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో కూడిన విద్య అందుతుందని సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో హ్యాపీ పేస్కూల్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రెండేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులకు విద్యాబుద్ధులు, ఆంగ్ల భోదన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ఆయాలు, చిన్నారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం

మఠంపల్లి జూన్ 6 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాగర్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో పెదవీడు గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏరాప్టు చేశారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచ్ సయ్యద్ బీబీ, పరిశ్రమ అధికారి తూడి వెంకటరెడ్డి ప్రారంభించారు. కోదాడకు చెందిన వైద్యబృందంవారు సుమారు 150మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్ పరిశ్రమ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మఠంపల్లి జూన్ 6 ప్రభాతవార్త



టాటా ఏసి బైక్‌ను ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం మండలకేంద్రంలోని హెచ్‌పి బంక్ సమీపంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సత్తారపు వీరయ్య వ్యక్తిగత పనుల నిమిత్తం భార్యతో కలిసి హుజూర్‌నగర్ వైపు వెళుతుండగా మఠంపల్లిలోని హెచ్‌పి బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసి వాహనం ఢీకొనడంతో సత్తారపు వీరయ్య (49) అక్కడికక్కడే మృతి చెందగా ఆయన భార్యకు గాయాలు కావడంతో హుటాహుటిన హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మఠంపల్లి ఎస్‌ఐ సిహెచ్.బాలకృష్ణ తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

కట్టంగూర్, జూన్ 6 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి మేకల పార్వతమ్మ భర్త, బిఆర్ఎస్ మండల నాయకులు మేకల జనార్ధన్, మేకల రమేష్‌ల తండ్రి మేకల పెద్దఈదయ్య మృతిచెందడంతో మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మేకల కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా మండలకేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు గుండు సురేష్‌గౌడ్ అకాల మరణంతో ఎమ్మెల్యే సురేష్ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. సురేష్ కుటింబికులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడ పెట్టించింది. నివాళులర్పించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్, మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, బొల్లెద్దు యాదయ్య, అంతటి గోపాల్, కానుగు లింగయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, జూన్ 6 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన ఇరువురు మృతిచెందడంతో వారి కుటుంబాలను మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి మృతదేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. తొలుత మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి మేకల పార్వతమ్మ భర్త, బిఆర్ఎస్ మండల నాయకులు మేకల జనార్ధన్, మేకల రమేష్‌ల తండ్రి మేకల పెద్దఈదయ్య మృతిచెందడంతో ఆయనకు నివాళులర్పించారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు గుండు సురేష్‌గౌడ్ అకాల మరణంతో ఆయన మృతదేహంపై పూలమాలవేసి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, మేడి ఇద్దయ్య, మాతంగి యాదయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణ, గోశిక అంజన్‌కుమార్, నిమ్మల యాదయ్య, గాదగోని వెంకన్నగౌడ్, మేడి నాగరాజు ఉన్నారు.

## ఆశా వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తవిటి వెంకటమ్మ

కట్టంగూర్, జూన్ 6 ప్రభాతవార్త



కట్టంగూరు మండలానికి చెందిన ఆశా వర్కర్ తవిటి వెంకటమ్మ సిఐటియు అనుబంధ మండల ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా పనిచేస్తూ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జరిగిన ఎన్నికల్లో జిల్లాప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు తెలిపారు. ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీలో కట్టంగూరు మండలానికి చెందిన చౌగోని ధనలక్ష్మి, ఊటుకూరి పార్వతమ్మ, భూపతి రేణుక జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. సిఐటియు మండల కమిటీ పక్షాన వారికి విప్లవ అభినందనలు తెలిపినట్లు సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు అన్నారు. ఈకార్యక్రమంలో అయితగోని విజయమ్మ, గాజుల శ్రీదేవి, గండమళ్ళ సంధ్య, గడగోజు సుజాత, భీమనబోయిన శోభా, చిత్రం పద్మ, భారతి, పద్మావతి పాల్గొన్నారు.

## నూతన ధ్వజ స్థంబానికి

### ఇత్తడి తొడుగు బహుకరణ

బీబీనగర్, జూన్ 6 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బస్వేశ్వర స్వామి ఆలయంలో ధ్వజ స్థంబానికి మండల రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి సహకారంతో నూతన ధ్వజ స్థంబానికి ఇత్తడి తొడుగు నిర్మాణంకు అయ్యే రూ.2 లక్షల విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, కొలను దేవేందర్‌రెడ్డి, దాసరి చంద్రకళ బస్వయ్య, వార్డు సభ్యులు కుంభం శుభాష్‌గౌడ్, ఆలేటి రామ్ కొండల్, మాజీ చైర్మన్లు యర్రబోతు శ్రీనివాస్, ఆల్వ వీరారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఆల్వ బలవంతరెడ్డి, ధర్మకర్తలు బద్దం అంజయ్య, గండు చంద్రయ్య, నాయకులు వాకిటి యాదిరెడ్డి, ఆల్వ అన్నంతరెడ్డి, వాకిటి బాల్‌రెడ్డి, య ర్రబోతు నర్సింగ్‌రావు, గండు పెంటయ్య, యర్రబోతు అంజయ్య, సందిగారి కృష్ణ తదితరులున్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ చతుర్థ వార్షికోత్సవాల్లో భాగంగా 1100 పార్థివ లింగాలతో సమన్యాస పూర్వక ఎకాదశ రుద్రాభిషేకాలు, అభిషేకాలు, పంచామృతములతో ఆంజనేయ స్వామి అభిషేకాలు, మంగళ హారతి, మంత్రపుష్పం, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకుడు సోమవరపు సత్తయ్యగుప్తా- వెంకటమ్మ దంపతుల చేతుల మీదుగా కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి పరమేష్, మంచికంటి భాస్కర్‌గుప్తా, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, ఆలయ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, జక్కర్తి శేఖర్, బొబ్బిళ్ల రాజేందర్, చెరుకు లింగస్వామి, సుర్వి బాలరాజు, మునుకుంట్ల సత్యనారాయణ, ఊడుగు శ్రీను, బొంగు జంగయ్యగౌడ్, లింగస్వామి, మహేష్, రవ్వ విజయ్, నర్సింహా, గుజ్జుల రవీందర్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, బాలగోని గణేష్ తదితరులున్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి

### - పోలీసు మీకోసం కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి

చందుర్తి, ప్రభాతవార్త :



ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషిచేస్తామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజాశ్రేయస్సు కోసం పోలీసులను నిరంతరం కృషిచేస్తారన్నారు. ముఖ్యంగా వరకట్న వేధింపులకు గురి చేయవద్దన్నారు. గ్రామంలోని అసాంఘీక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. డయల్ 100 ను సద్వినియోగం చేసుకోమన్నారు. షీ టీంపై అవగాహన కల్పించారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారన్నారు. సిఐ కిరణ్ కుమార్ పోలీసు యొక్క విధులు, సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జిల్లెల్ల రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఇద్దరు వివోఏలు...

### -మోసం చేశారని మిగతా వివోఏల ఆరోపణ



చందుర్తి, ప్రభాతవార్త :

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల వివోఏలు 33 రోజులుగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మండల వివోఏల సంఘం అధ్యక్షురాలు స్వరూప, ఎన్గల్ వివోఏ శేషాద్రి ఇద్దరూ విధుల్లో చేరుతున్నట్లు మంగళవారం ఐకెపి ఏపీఎం రజితకు వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల వివోఏలకు తెలవకుండా ఇద్దరూ సమ్మెకు తూట్లు పొడిచి విధుల్లో చేరడం ఎంతవరకు సమంజసం అని మండల వివోలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో చేరిన ఇద్దరూ వీవోఏలను మిగతా వివోఏలు నిలదీయడంతో మీతో పాటు సమ్మెలో పాల్గొంటామన్నారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మె విరమించేది లేదని వివోఏలు తెలిపారు.

## చందుర్తిలో బడిబాట కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త :.



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ బడుల గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో ఫీజులు లేని నాణ్యమైన విద్యతో పాటుగా ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన, ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలంతో పాటుగా గురుకుల, నవోదయ స్థాయిలో బోధన ఇస్తామని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు చంద్రకళ, నరేష్, ముఖేష్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా బడిబాట

వేములవాడ, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపే లక్ష్యంగా చేపట్టిన జయశంకర్ బడిబాట తిప్పాపూర్‌లో మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. బడబాటలో ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బన్నాజీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన సదుపాయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూల్లో అర్హులైన ఉపాధ్యాయులచే బోధనతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీదేవి, మహేష్, నాగరాణి, సంగీత, పట్టణ రిసోర్స్ పర్సన్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్‌వి నాయకులు వంటల చేతన్ కుమార్

కేతేపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌గౌడ్‌ను కలిసి బిఆర్ఎస్‌వి నాయకులు వంటల చేతన్ కుమార్ శాలువాతో సన్మానించారు.

# దేశం గర్వపడే విధంగా తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి : మంత్రి కేటిఆర్







## దండుమల్కాపురంలో ఘనంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు

## రూ.150 కోట్లతో నిర్మించనున్న టాయ్ పార్కుకు శంకుస్థాపన

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో భారత దేశం గర్వపడే విధంగా పరిశ్రమల రంగం పరుగెడుతుందని రాష్ట్ర ఐటి, మున్సిపల్ అడ్మినిస్ట్రేటీవ్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కులో రూ. 150 కోట్లతో 106 ఎకరాల్లో నిర్మించే టాయ్ పార్కుకు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథార్టీ సెంటర్లకు, 51 నూతన పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పారిశ్రామిక వాడలో రూపొందించిన ఉత్పత్తుల ఎగ్జిబిసన్ స్టాల్స్‌ను మంత్రి కేటిఆర్ తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్న ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 10వ సంవత్సవంలో అడుగు పెడుతున్న తరుణంలో పరిశ్రమలు, విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, పర్యావరణం, పచ్చదనం, సంక్షేమాభివృద్ధి రంగాల్లో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సమ్మిళిత, సమీకృత, సమతుల్యత అభివృద్ధి జరగుతుందని, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకంగా అవిష్కరించబడిందన్నారు. 75 వసంతాలు ఏ రాష్ట్రంలో కూడా జరుగని ఆసక్తికరమైన పనులు తెలంగాణ రాష్ట్రంలో నేడు సిఎం కేసిఆర్ నాయకత్వంలో పురుడ పోసుకుని సమర్ధవంతంగా సాగు తున్నాయన్నారు. సెంటర్ ఫర్ సైన్స్ సంస్థ కొన్ని ప్రాతిపధికలపై తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని తన నివేధికల్లో పేర్కొందన్నారు. బిజినెస్ ర్యాంకింగ్‌లో పరిశ్రమలకు సంబంధించిన సత్వర అనుమతులు ఇసూ_్తన్నామని తెలిపారు. టిఎస్ ఐపాస్ విధాదం ద్వారా మొదటి రోజే పరిశ్రమలకు సంబంధించిన పనులు మొదలు పెట్టవచ్చుని, స్వీయ దృవీకరణ ద్వారా అనుమతిస్తామని తెలిపారు. 15 రోజుల్లో అనుమతులు ఇవ్వకపోతే 16వ రోజు నుంచి రోజుకు రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించుకోవడం జరుగు తుందన్నారు. అమెరికాలో కూడా ఇలాంటి పాలసీ లేదని, అమెరికన్ పారిక్రశామికవత్తేలు తనతో అన్నట్లు మంత్రి కేటిఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని పాటస్తున్నా మన్నారు. పర్యావరణం సంబంధించి 240 కోట్ల మొక్కలు నాటడంతో 5.13 లక్షల ఎకరాల కొత్త అడవి ఏర్పడటంతో పాటు 7.7 శాతం అడవి పెరుగడం సిఎం కేసిఆర్ సాధించిన ఘనతకు నిదర్శనమన్నారు. పర్యావరణం పట్ల ఆయనకున్న ముందు చూపే దీనికి నిదర్శనమన్నారు. తెలంగాణ జనాభా మూడు శాతం ఉన్నా కూడా జాతీయ పంచాయతీ అవార్డుల్లో మాత్రం 30 శాతం సాధించి పల్లె ప్రగతి ద్వారా గ్రామ సీమలను అభివృద్ధి పరచామన్నారు. పట్టణ ప్రగతిలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు కూడా తెలంగాణ రాష్ట్రం సొంతం చేసుకందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా జరుగు తున్నాయన్నారు. పెన్షన్ దారులు, పారశ్రామికవేత్తలు, సమాంతరంగా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ రోజు తెలంగాణే దేశానికి పాఠాలు నేర్పుతున్నదని, సినీనటుడు రజనీకాంత్ హైద్రాబాద్‌ను చూస్తే న్యూయార్క్‌లాగా ఉందని ప్రశంసించడమే ఇందుకు కారణమన్నారు. పక్కనే ఉన్న గుజరాత్‌లో పవర్ హాలిడే ఉందన్నారు. మనం 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేసి పర్యావరణహితం కోసం పాటు పడుతున్నా మన్నారు. గ్రీన్ బడ్జెట్ చట్టంలో ప్రతిపాధించామన్నారు. గత 66 ఏళ్లలో జరిగిన పని ఈ తొమ్మిదేళ్లల్లోనే సిఎం కేసిఆర్ నాయకత్వంలో సాధించుకున్నామన్నారు. అమెరికా ఇంజనీర్లు సైతం కాలేశ్వరం ప్రాజెక్టుపై అభినందించడం జరిగదిందన్నారు. 1850 ఎకరాల దండు మల్కాపురం పారిశ్రామిక సమూహంలో త్రాగునీరు అందిస్తామన్నారు. వ్యవసాయ, ఐటి ఉత్పత్తుల్లో ముందుకున్నామన్నారు. 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నుంచి ఈ రోజు ముడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించే స్థితికి ఎదిగా మన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఇది అతి పెద్ద విజయమన్నారు. తెలంగాణ రాక ముందు ఎలా ఉందో.. వచ్చాక ఎలా ఉందో ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో పరిశీలించి ఆలోచించాలన్నారు. ఏ రంగంలో కూడా తెలంగాణ తీసిపోదన్నారు. దేశం గర్వపడే విధంగా అఖండ విజయం తెలంగాణ సాధించిం దన్నారు. మునుగోడు, చౌటుప్పల్ పరిసర ప్రాంతల స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు దండుమల్కాపురం పరిశ్రామిక పార్కులో ఏర్పాటు చేసిన స్కిల్ బిల్డింగ్ సెంటర్‌లో యువతకు నైపుణ్య శిక్షణ అందిసా_్తమన్నారు. ప్రభుత్వం అందించే రాయి తీలను అందిపుచ్చుకుంటూ పరిశ్రమలు ఎదగడంతో పాటు ఉపాది అవకాశాలు పెంచుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలని పారిశ్రామిక వేత్తలను మంత్రి కేటిఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జెడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎంసి.కోటిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర ఐటి శాఖ రపిస్పిల్ సెక్రటరీ జయేష్ రంజన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టిఎస్ ఐఐసి ఛైర్మన్ బాలమల్లు, రాష్ట్ర గీత కార్మిక సొసైటీ ఛైర్మన్ పల్లె రవికుమార్, అయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణారెరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ట్రైకార్ ఛైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, టిఐఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సుదీర్‌రెడ్డి, నాయకులు కర్నాటి విద్యాసాగర్, సర్పంచు యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాస్‌రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# రాష్ట్రంలో చేనేత సంక్షేమానికి పెద్దపీఠ : మంత్రి కేటిఆర్

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త



చేనేతల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని కొయ్యల గూడెం చేనేత వస్త్ర మెగా షోరూం, దుకాణా సముదాయాల నిర్మాణాల భూమిపూజ మంగళవారం మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ నేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపీఠ వేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేతన్నలు సద్వినియోగం చేసుకుంటూ మరింత ఆర్థిక ప్రగతి సాధించా లన్నారు. ఇటీవల మృతి చెందిన నేతన్నకు బీమా పథకం కింద మంజూరు అయిన రూ.10 లక్షల చెక్కులను ఇద్దరు కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జెడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎంసి.కోటిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర ఐటి శాఖ రపిస్పిల్ సెక్రటరీ జయేష్ రంజన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టిఎస్ ఐఐసి ఛైర్మన్ బాలమల్లు, రాష్ట్ర గీత కార్మిక సొసైటీ ఛైర్మన్ పల్లె రవికుమార్, అయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణారెరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ట్రైకార్ ఛైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, టిఐఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సుదీర్‌రెడ్డి, ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ, గడ్డం జయ శంకర్, గంజి మార్కండేయ పొట్టబత్తిని హరేకృష్ణ తదితరులున్నారు.

## పోలీస్‌శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

### జిల్లాలో 16మంది హెడ్‌కానిస్టేబుళ్లకు ఎఎస్‌ఐలుగా పదోన్నతి

### పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### జిల్లా ఎస్పీ అపూర్వరావు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న 16మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఎఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు. పదోన్నతి పొందిన ఎఎస్‌ఐలకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకమవుతూ బాధ్యతతో పనిచేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరైన న్యాయం జరిగే విధంగా పనిచేయాలన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షేక్ అబ్బాస్ బేగం

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టి.పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షేక్ అబ్బాస్ బేగంను ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ, కేతరాజు అచ్చయ్య, కళ్లెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్, ఊదరి శ్యామ్, యూసుఫ్, భాస్కర్‌రెడ్డి, ఎండి.వసీమ్, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహా, బండమీది వెంకటేశం, ఎర్ర శంకర్, వెలుగు రాంబాబు తదితరులున్నారు.



# పేదల ఇండ్లస్థలాల కోసం జైలుకు కాదు ఉరి కంబానికైనా సిద్ధమే....

**ఫాంహౌస్‌ను అధికారం కోసం కాదు, 100 గజాల కోసం ఉద్యమం**

**- అధికారం ఇవ్వండి ఒక్క సంతకంతో మీతలరాతలు మారుస్తా**



నేరేడుచర్లటౌన్ జూన్ 6 ప్రభాతవార్త

నిరుపేదలు ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన పోరాటంలో జైలుకు కాదు, ఉరి కంబానికైనా సిద్ధమేనని బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ భరోసా ఇచ్చారు. నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో సర్వే.నెం.243, 244 ప్రభుత ్వ భూములలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వేసిన గుడిసెలను మంగళవారం సందర్శించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ భూమి పేదల భూమిఅన్నారు. నిరుపేదలు ఫాంహౌస్‌ల కోసం, అధికారం కోసం కాదని, 100 గజాల భూమికోసం చేస్తున్న పోరాటాన్ని ప్రభుత ్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. నిరుపేదల ఉద్యమానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. ఒకే సర్వేనెంబర్‌లో దొరలకు వందలాది ఎకరాల భూమి ఉంటుందని, నిరుపేదలకు జానెడు భూమికూడాదక్కదని విచారం వ్యక్తం చేశారు. యాదాద్రి పవర్‌ప్లాంట్, మేళ్ళచెరువు తదితర ప్రాంతాలలో ంగపత్రాలు సృష్టి ్ంచి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములలో కార్యాలయాలు నిర్మించాలని ఏ చట్టంలోనైనా ఉందా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం కోకాపేటలో కోట్లాది రూపాయలు విలువచేసే ఎకరాల భూమి కేటాయించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ధరణిపేరుతో పల్లెల్లో ఉన్న ప్రభుత్వ భూములను పల్లె ప్రకృతికి, స్మశానవాటికలకు, క్రీడాప్రాంగణాలు, డంపింగ్ యార్డులు నిర్మిస్తూ పేదలకు ఇండ్లస్థలాలు మంజూరు చేయడం లేదని విమర్శించారు. దున్నపోతుకు మేతవేసి బర్రెనుపాలు ఇవ్వాలని కోరడం తగదని, అధికారం మా చేతుల్లో పెట్టండి, పువ్వుల్లో పెట్టి చూసుకుంటామని, ఒక్క సంతకంతో మీ జీవితాలను మారుస్తామని హామీ ఇచ్చారు. గత 60 సంవత్సరాలుగా ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వాలు పేదలను మోసగిస్తునే ఉన్నారని, ప్రలోభాలకు గురై ఓట్లు వేయకుండా పేదల పక్షాన పోరాడే పార్టీలను గెలిపించాలని కోరారు. ఆయన వెంట బిఎస్‌పి రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబశివగౌడ్, జిల్లా అధ ్యక్షుడు మల్లేష్‌యాదవ్, జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్, జిల్లా కన్వీనర్ నాగమణి, నియోజకవర్గ అధ్యక్షులు మంద రవి, నియోజకవర్గ నాయకురాలు రమణ, బిఎస్‌పి మండలకన్వీనర్ కర్రి సతీష్‌రెడ్డి, నిరుపేదల సంఘం ప్రతినిధులు వాస పల్లయ ్య, వాసా కరుణాకర్, హుస్సేన్, మాలాంబి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దేశానికే ఆదర్శం

సూర్యాపేట టౌన్, జూన్ 6 ప్రభాతవార్త

తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్మిక ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి సమీపంలో మండలంలోని ఇమాంపేట గ్రామంలో 36 ఎకరాల స్థలంలో ఆటోనగర్ పనులకు శంఖుస్థాపన చేసి మాట్లాడారు. దశాబ్దాల తరబడి గోసపడిన తెలంగాణ ప్రజలు అనతికాలంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అనూహ్యమైన ప్రగతి సాధించి శాఖల వారీగా ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో నెంబర్‌వన్ ఇండస్ట్రియల్‌గా దండు మల్కాపూర్ అవతరించిందని, పారిశ్రామిక రంగంలో 22 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిన ఘనత సీఎం కెసిఆర్‌దేనన్నారు. అన్ని రంగాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని, గతంలో ఉపాధి కోసం వలసలు పోయిన రాష్ట్రంలో వలసలు వచ్చే పరిస్థితికి చేరుకుందన్నారు. తొమ్మిదేళ్ల డబుల్ ఇంజిన్ సర్కారు పాలనలో వారానికి రెండు రోజుల పవర్ హాలిడే కొనసాగుతుందని తెలంగాణలో కరెంట్ పొమ్మన్నా పోయే పరిస్థితి లేదన్నారు. బిజెపి గుడి, మసీదులతో రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. ఆటోనగర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన పేదలకు న్యాయం చేస్తామని, అంత కంటే మంచి వ్యవసాయ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపిటిసి మామిడి కిరణ్, సర్పంచ్ పాముల ఉపేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, టిఎస్ఐఐసి మేనేజర్ నాగరాజు, తహసీల్దార్ వెంకన్న, వివిధ రకాల కార్మిక యూనియన్‌ల నాయకులు జానిపాషా, బాలకృష్ణగౌడ్, కడారి వెంకన్న, నాగిరెడ్డి, భగవాన్, సలీం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉండదు .. ఒంటరిగానే పోటీ చేస్తాం

భువనగిరి ప్రభాతవార్త :

త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌తో బిజేపీకి ఎటువంటి పొత్తు ఉండదని ఒంటిగానే పోటీ చేస్తామని పార్లమెంట్ సభ్యులు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు భారతిబెన్ ధీరుబాయి సియాల్ స్పష్టం చేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ మహాజన సంపర్క్ యోజన కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితకు ఉన్న సంబంధాలపై విచారణ జరుగుతుందని, త్వరలో నిజనిజాలు బయటకొస్తాయని అన్నారు. విచారణలో ఎటువంటి ఆలస్యం జరగదు. చట్టం తన పని తను చేసుకుంటూ వెళ్తుందని బిజేపీ నాయకులు నాయకురాలు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన రైల్వే ప్రమాదం దురదృష్టకరమని, ఈ సంఘటనపై సీబీఐ విచారణ మొదలుపెట్టిందని తెలిపారు. విలేకరుల సమావేశంలో బిజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పీ.వీ.శ్యాంసుందర్‌రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు డా.బూరనర్సయ్యగౌడ్, ఆ పార్టీ సీనియర్ నాయకులు భాష్యం భాస్కర్, నల్ల నర్సింగ్‌రావు, పడమటి జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రీడాపోటీలు

మిర్యాలగూడ రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్‌పి క్యాంపులోని ఇండోర్ స్టేడియంలో నెల రోజులుగా సాగిన జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ అధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ బాడ్మింటన్ క్యాంపు మంగళవారంతో ముగిసింది. క్యాంపు నిర్వాహకులు నల్లగొండ జిల్లా కోచ్ రామకృష్ణ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సాహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంజయ్య, కార్యదర్శి అజీమొద్దీన్‌లు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, సీనియర్ క్రీడాకారులు ఈశ్వర్, సుబ్రహణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలవిరాట్లకు పట్టు వస్త్రాల సమర్పణ

భువనగిరి ప్రభాతవార్త:





శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వల్లి దేవసేన సమేత మూలవిరాట్లకు ఆలయ ప్రధాన పూజారి నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించి, గంధం, విభూది, పసుపు, కుంకుమ, తేనె, నెయ్యి, పంచదార, ఆవుపాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పట్టు వస్త్రాలు దాతలుగా పోచంపల్లి వాస్తవ్యులు కొత్తపెల్లి సంధ్యారాణి లక్ష్మయ్య, కుమారుడు దిలీప్, కోడలు సాయి భాను, జూలూరు వాస్తవ్యులు పద్మ అశోక్ రాజాశ్వేరి దంపతులు దాతలుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చీకటి మల్ల రాములు, ఆకుల రమేష్, లెంకలపల్లి శ్రీధర్, ఎం.కోజిఉపేష్, ధనంజయ జగన్మోహన్‌రెడ్డి, పిట్టల మురళి, మహిళా భక్తురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సాగర్ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో చోరి

*నాగార్జున సాగర్, జూన్ 06, (ప్రభాతవార్త):*

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని డౌన్ పార్క్ సమీపాన ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో సోమవారం రాత్రి చోరి జరిగినట్లు సాగర్ ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలోకి వెళ్ళి పలు ఆభరణాలు హుండీలో ఉన్న నగదు మొత్తం వాటి విలువ ఐదు లక్షల పై చిలుకు ఉంటుందని అంచనా. ఆలయ కమిటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం సహాయంతో ఆలయంలో చోరీ జరిగిన ప్రాంతాలను పరిశీలించమని త్వరలో దొంగలు పట్టుకొని చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా ఇటీవల కాలంలో సాగర్‌లో మూడు దేవాలయాల్లో దొంగతనాలు జరిగినట్లు పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ చేయడం లేదని సాగర్ కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. ఇటీవల సాగర్ పైలాన్ కాలనీలో ఇంట్లో నిద్రిస్తున్న మహిళ తలపై కర్రతో కొట్టి మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు, చెవి కమ్మలు దోచుకెళ్ళారు. అలాగే హెచ్‌పి పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న సుందరం ఇంట్లో తాళం వేసిన ఇంట్లో చోరి



చేసి బంగారం, నగదును దోచుకెళ్ళారు. దీంతో సాగర్ ప్రజలు భయ ఆందోళనలతో ఉన్నారు. కావున పోలీస్ అధికారులు పెట్రోలింగ్‌ను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కర్నాటి శ్రీనివాస్‌కు జిల్లా ఉత్తమ చేనేత కార్మికుడిగా అవార్డు

*చండూరు,6జూన్,(ప్రభాతవార్త):*

చండూరుకు చెందిన కర్నాటి శ్రీనివాసులు జిల్లా ఉత్తమ చేనేత కార్మికుడిగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నల్లగొండలో నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో భాగంగా అవార్డును ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, నోముల భగత్ కుమార్, అధికారులు కలిసి శ్రీనివాస్‌కు అందజేశారు. చేనేత కార్మికుడిగా రాణిస్తూ కార్మికుల సంక్షేమంకోసం కృషి చేస్తున్నందుకుగానే ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు. తనకు అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని, తనపై మరింత బాధ్యత పెరిగిందని ,కార్మికులకు ప్రభుత్వ పథకాలనే చేరవేయడంతో పాటు కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని కర్నాటి శ్రీనివాస్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈయన చేనేత కార్మికుడే కాకుండా చేనేత సహకార సంఘానికి రెండు పర్యాయాలు



డైరెక్టర్‌గా సేవలందించి, మూడో పర్యాయం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అవార్డు రావడంపట్ల స్థానికులు, పలువురు అభినందనలు తెలిపారు.

# పారిశ్రామికవృద్ధితోనే జీవన ప్రమాణాల మెరుగు

*త్రిపురారం,6జూన్,(ప్రభాతవార్త):*

మారుమూల ప్రాంతాల్లో యువత, ఉపాధి, ఉద్యోగ కల్పనతో పాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవచ్చుని సైట్ హెడ్ కృష్ణారావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన పారిశ్రామిక ప్రగతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మండలంలో పెద్దదేవులపల్లిలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ యూనిట్‌కు సిఎస్సార్ ఉత్తమ పురస్కార అవార్డును జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్, నోముల భగత్ కుమార్ చేతులమీదుగా యూనిట్ సైట్ హెడ్ కృష్ణారావు, లైసెన్ హెడ్ శరత్ చంద్రారెడ్డి, హెచ్‌ఆర్ హెడ్ నారాయణలకు అందజేశారు. కార్యక్రమంలో సమస్త సభ్యులు జానపాటి సతీష్ కుమార్, నవీన్‌కుమార్, తదితరులు ఉన్నారు. పలువురి అభినందనలు: పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పెద్దదేవులపల్లిలో గల డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌కు సిఎస్సార్ ఉత్తమ అవార్డు రావడం పట్ల ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు శిక్షణ,



ఉద్యోగ ఉపాధి కల్పనతో పాటు ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక అభివృద్ధికి దోహద పడిందన్నారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.నరేందర్, గుండెబోయిన కోటేష్ యాదవ్, పలువులు ట్రేడ్ యూనియన్ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

*నేరేడుచర్లరూరల్ జూన్ 6 పభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందజేయబడుతుందని పెంచికల్‌దిన్న సర్పంచ్ సుంకర వాణి శ్రీరాంమూర్తి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మన ఊరు, మన బడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కలి ్పస్తున్నట్లు, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు సామాజిక స్పృహతో సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరికొండ అని ల్‌కుమార్, పాఠశాల యాజమాన్య



కమిటి చైర్మన్ మేకల సావిత్రి, పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, యాద య్యా, శ్యాంప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు సుగుణ, సైదమ్మ, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడికి ఆర్థిక సహాయం

*పెద్దవూర, జూన్ 6 (ప్రభాతవార్త):*



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నాయనవానికుంట గ్రామానికి చెందిన మేకల లక్ష్మయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త, వైష్ణవి కన్‌స్ట్రక్షన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మంగళవారం బాధితుడి ఇంటికి విచ్చేసి తక్షణం 5వేల రూపాయల ఆర్థిక సహాయం, అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న కత్తి గోవిందరెడ్డికి 5వేల రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వినయ్‌రెడ్డి, పెద్దవూర ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్ జానీ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ విక్రమ్‌రెడ్డి, వెంకన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మినరసింహస్వామి కళ్యాణం

*తిప్పర్తి, జూన్ 6, (ప్రభాతవార్త):*



పానగల్‌లోని శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మినరసింహ స్వామి వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం మంటప పూజలతో ప్రారంభమై స్వామి వారికి మహా కుంభాభిషేకం అలంకారం, బలి నివేదన, పూర్ణాహుతి అనంతరం శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాదాశీర్వచనం, సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు రాపోలు శ్రీనివాస్, తోట రామాంజనేయులు, బూరుగు బాలకిషన్, చొక్కారపు వెంకన్న, మాధవి, పాలాభి విజయమోహన్, మిర్యాల యాదయ్య, మిట్టపల్లి రాజేందర్, వనమా నరసింహ, సాంబశివ, భారతి, ఉమారాణి, సైదులు, దేవేందర్, వాసుదేవ్, శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడలు

*త్రిపురారం,6జూన్,(ప్రభాతవార్త):*



గ్రీమీణ ప్రాంతాలలోని క్రీడాకారుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయని సర్పంచ్ బాల్తి పద్మ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మర్రిగూడెంలో మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా క్రికెట్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు దేహదారుధ్యంతో పాటు స్నేహ బంధాలను పెంపొందిస్తాయని, క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల నాయకులు బాల్తి శ్రీనివాస్, ఫౌండేషన్ సమన్వయకర్త మండలి లింగయ్య, ఆర్గనైజర్లు చిరంజీవి, అశోక్ , కోటి సైదయ్య, క్రాంతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు

## బీజేపీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, ఎంపీ బారతీబెన్ ధీరుబాయ్

ఆలేరు, జూన్ 6, ప్రభాతవార్త:

బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తి లేదని బీజేపీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, ఎంపీ బారతీబెన్ దీరుబాయ్ ఫియాల్ స్పష్టం చేశారు. మంగళవారం స్తానిక ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మహాజన్ సంపర్క్ యోజన మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు హరిశంకర్‌గౌడ్ అద్యక్షతన జరిగిన వివిధ మోర్చాల నాయకుల సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరై సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని మీడియాలో వచ్చిన కథనాలపై క్లారిటీ ఇచ్చారు. లిక్కర్ స్కామ్ కేసులో కవిత మీద విచారణ కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం కారణంగా పేదలకు రేషన్ బియ్యం సరిగా అందడం లేదన్నారు. ప్రధానమంత్రి అవాజ్ యోజన కింద ఇచ్చిన ఇండ్లను కేసీఆర్ రాష్ట్రంలో నిర్మించలేదని తెలిపారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా అద్యక్షులు పీవీ శ్యామ్ సుందర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, దాసరి మల్లేశం, జంపాల శ్రీనివాస్, బీజేపీ మండల అద్యక్షులు దుసరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి పులిపాలుపుల మహేష్, బందెల సుభాష్, అలీ సందీప్, కల్లెం రాజు, జెట్టా సిద్దులు, మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, పట్టణ మహిళా అద్యక్షులు కీర్తి, సోషల్ మీడియా కన్వీనర్ బిట్కూరి ప్రదీప్, బీజేవైఎం పట్టణ అద్యక్షులు పెరపు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మినిస్ట్రేషన్ అధికారిగా శేనగాని వెంకటేశ్వర్లు గౌడ్

## అభినందనలు తెలిపిన మిత్రులు బందువులు

పెన్‌పహాడ్, జూన్ 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన శనగాని వెంకటేశ్వర్లుగౌడ్ పీఎస్ నుండి ఐజీపీ ట్రైనింగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గౌడ్‌కి మంగళవారం మిత్రులు, బందువులు అభినందనలు తెలిపారు. అనంతరం ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపిన వారిలో ఎస్సీ రైల్వే డివిజనల్ వర్క్‌షాప్ ప్రెసిడెంట్ బాబునాయక్, నరేష్‌గౌడ్, దేశగాని బాబుగౌడ్, పందుల నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, జూన్ 6, ప్రభాతవార్త:

ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో మోతె మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకిరెడ్డి శ్రీనివాస్ ఆయనతో పాటు గోగుల వెంకన్న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 ఏండ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతో పాటు దేశ రాజకీయాలను ప్రబావితం చేస్తున్నదని అన్నారు. బంగారు తెలంగాణ సాధన క్రమంలో ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సీఎం కేసీఆర్ అవిరామ కృషి చేస్తున్నారని




అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి బాస్కరరావు, నరసింహారావు, గ్రామశాఖ అద్యక్షులు వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన: చైర్మన్

ఆలేరు, జూన్ 6, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్‌పేటలో పీయుఎఫ్ఐడీసీ 96 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ అభివృద్ధి పనులను మంగళవారం రోజున ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య పనులను పరిశీలించారు. అనంతరం బహదూర్ పేటకు చెందిన ద్యాప రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు దయ్యాల సంపత్, ముద్దేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకులు చేరిక

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం వారి జన్మదినోత్సవ సందర్భంగా వారి స్వగృహంలో ఆత్మకూరు మండల టౌన్ నుండి బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నింటి మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశం అనంతరెడ్డి, సీనియర్ నాయకులు పాశం మల్లారెడ్డి, ఎలిమినేటి శ్రీధర్‌రెడ్డి, పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీల యువజన నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య జన్మదినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య జన్మదినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లను పంపిణీ చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బస్ షెల్టర్ నిర్మాణం ప్రారంభం

భువనగిరి ప్రభాతవార్త:



రోటరీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ పక్కన ప్రయాణికుల కొరకు బస్సు షెల్టర్‌ను నిర్మించారు. రోటరీ క్లబ్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం పట్టణంలో మూడు బస్ షెల్టర్స్ నిర్మించామని రోడ్డు వెడల్పులో లొలగించబడిన నేపథ్యంలో బస్సు షెల్టర్‌ను పునర్ నిర్మించడం పట్టణ రోటరీ క్లబ్ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమం రోటరీ సెంట్రల్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, ఎన్నిక గవర్నర్ శరత్ చౌదరి, కరిపే నర్సింగ్‌రావు, కార్యదర్శి జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, సహాయక గవర్నర్ అడ్వకేట్ పైళ్ల లింగారెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, బుచ్చిరెడ్డి అశోక్‌కుమార్, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, నాగేశ్వరరావు, మోహన్‌రెడ్డి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# యాదాద్రీషుని సేవలో జైళ్ళ శాఖ ఐజీ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::



యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని జైళ్ళ శాఖ ఐజీ వై.రాజేష్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శ్రీస్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# ఎలుగల బాలయ్య ఆశలను సాధించాలి

ఆలేరు, జూన్ 6, ప్రభాతవార్త:



ఎలుగల బాలయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రోజున సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ ఎలుగల బాలయ్య రెండవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో తమ వ్యక్తిగత స్వార్తం కోసం పార్టీలు మారి ప్రయోజనాలు పొందుతున్న తరుణంలో కూడా జీవితాంతం తాను నమ్మిన సిద్దాంతాన్ని కట్టుబడి మరణించేంత వరకు ఎర్రజెండాను చేత పట్టిన వీరుడు ఎలుగల బాలయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ మోరిగాడి అజయ్ అంజయ్య, మొరిగాడి లక్ష్మణ్, ఎర్ర రాజు, దండు నాగరాజు, మరిగాడి మహేస్, కాసుల నరేష్, ఎక్కాల దేవి, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పున ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ వేడుకలు

*నాగారం 06 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ కమ్యూనిటీ దేవాలయ పున ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు మంగళవారం స్థానిక సంఘ కాపరి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధనలో భాగంగా గ్రామంలోని సిఎస్ఐ సంఘ సభ్యులు మరియు వారి బంధువులు అత్యధికంగా హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో రెవ అమృతరావు, గ్రూప్ చైర్మెన్ రె.వ.పురుషోత్తం, విలీల్ జాయ్, గ్రూప్ సెక్రటరీ కదారి సోమయ్య, పాస్టేట్ సెక్రటరీ జక్కుల రాజు, ట్రెజరర్ ముదిగొండ లాజర్, సంఘ పెద్ద మనిషి కర్నె మాణిక్యం, సంఘ సభ్యులు యాట భాస్కర్, చిలుకూరు సామేలు, గోరంట్ల లక్ష్మయ్య, చిలుకూరి వెంకన్న, ఏరు ఏసేపు, యాట వినోద్, కలమ్మ, జయమ్మ,



మరియమ్మ, ధనమ్మ, ఉపేంద్ర, యాదమ్మ, గీత, పరిమళ, వసంత, సారమ్మ, మంజుల, కల్పన, స్వరూప, కవిత, శ్రీలత, అరుణ, మాధవి, కరుణ, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

*నాగారం 06 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని శాంతినగర్ సర్పంచ్ నాగుల్ మీరా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శాంతినగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా తమ వంతు బాధ్యతగా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు శ్రీరాములు, పాఠశాల చైర్మెన్ కాశీం, అంగన్‌వాడీ టీచర్ మంజుల, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# - ఫాంహౌస్‌ను అధికారం కోసం కాదు, 100 గజాల కోసం ఉద్యమం

## - అధికారం ఇవ్వండి ఒక్క సంతకంతో మీతలరాతలు మారుస్తా

*నేరేడుచర్లటౌన్ జూన్ 6 ప్రభాతవార్త*

నిరుపేదలు ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన పోరాటంలో జైలుకు కాదు, ఉరి కంబానికైనా సిద్ధమేనని బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ భరోసా ఇచ్చారు. నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో సర్వే.నెం.243, 244 ప్రభుత్వ భూములలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వేసిన గుడిసెలను మంగళవారం సందర్శించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ భూమి పేదల భూమిఅన్నారు. నిరుపేదలు ఫాంహౌస్‌ల కోసం, అధికారం కోసం కాదని, 100 గజాల భూమికోసం చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. నిరుపేదల ఉద్యమానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. ఒకే సర్వేనెంబర్‌లో దొరలకు వందలాది ఎకరాల భూమి ఉంటుందని, నిరుపేదలకు జానెడు భూమికూడాదక్కదని విచారం వ్యక్తం చేశారు. యాదాద్రి పవర్‌ప్లాంట్, మేళ్ళచెరువు తదితర ప్రాంతాలలో లాంగపత్రాలు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములలో కార్యాలయాలు నిర్మించాలని ఏ చట్టంలోనైనా ఉందా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం కోకాపేటలో కోట్లాది రూపాయలు విలువచేసే ఎకరాల భూమి కేటాయించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ధరణిపేరుతో పల్లెల్లో ఉన్న ప్రభుత్వ భూములను పల్లె ప్రకృతిక, స్మశానవాటికలకు, క్రీడాప్రాంగణాలు, డంపింగ్ యార్డ్‌లు నిర్మిస్తూ పేదలకు ఇండ్లస్థలాలు మంజూరు చేయడం లేదని విమర్శించారు. దున్నపోతుకు మేతవేసి బర్రెనుపాలు ఇవ్వాలని కోరడం తగదని, అధికారం మా చేతుల్లో పెట్టండి, పువ్వుల్లో పెట్టి చూసుకుంటామని, ఒక్క సంతకంతో మీ జీవితాలను మారుస్తామని హామీ ఇచ్చారు. గత 60 సంవత్సరాలుగా ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వాలు పేదలను మోసగిస్తునే ఉన్నారని, ప్రలోభాలకు గురై ఓట్లు వేయకుండా పేదల పక్షాన పోరాడే పార్టీలను గెలిపించాలని కోరారు. ఆయన వెంట బిఎస్‌పి రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబశివగౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్, జిల్లా కన్వీనర్ నాగమణి, నియోజకవర్గ అధ్యక్షులు మంద రవి, నియోజకవర్గ నాయకురాలు రమణ, బిఎస్‌పి మండలకన్వీనర్ కర్రి సతీష్‌రెడ్డి, నిరుపేదల సంఘం ప్రతినిధులు వాస పల్లయ్య, వాసా కరుణాకర్, హుస్సేన్, మాలాంబి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాలిపురంలో బడిబాట

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని మండలంలోని మాలిపురం గ్రామంలో ఎంపియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థులు బడిలో చేరాలని కోరుతూ బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజన వసతి, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే గుణాత్మక విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, అంజయ్య, ఆనందభాస్కర్, నరేష్, భాస్కర్‌రావు, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి, రెండు గెదేలు మృతి

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 6:*

రోడ్డు ప్రమాదంలో అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన పెరిక బిక్షమయ్య(45), అతని రెండు గెదేలను కారు, బస్సు ఢీకొనడంతో కొత్తపల్లి శివారులో అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం పెరిక బిక్షమయ్య తనకు ఉన్న రెండు గెదేలను పొలాల్లో మేపుకొని రాత్రి 9 గంటలకు తిరిగి తన స్వగ్రామమైన పంగవానికుంటకు తోలుకొని వెళ్తుంగా హాలియా నుంచి సాగర్ వైపు వెళ్తున్న ఐ10 టీఎస్05ఈవై 1750 నెంబర్ గల కారు అతివేగంగా వచ్చి బిక్షమయ్యను, రెండు గెదేలను ఢీకొట్టడంతో కిందపడిపోగా, అటు వైపు నుంచి వస్తున్న దేవరకొండ డీపోకు చెందిన టీఎస్05జెడ్0206 నెంబర్ గల బస్సు కూడా వేగంగా వచ్చి కిందపడిపోయిన బిక్షమయ్యను, గెదేలను ఢీకొనడంతో బలమైన దెబ్బలు తగిలి తలకు రక్తస్రావం అయి బిక్షమయ్య, రెండు గెదేలు మృతి చెందాయి. ఈమేరకు మృతుడి భార్య పెరిక సైదమ్మ ఫిర్యాదు చేయడంతో హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్తపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 6:*

అనుముల మండలం కొత్తపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో 2, 3 సంవత్సరాల పైన పిల్లల నమోదు చేయడం కోసం ర్యాలీ నిర్వహించి ప్రీ స్కూల్ ప్రాముఖ్యతను ఆనగా ఆట పాటలతో విద్య నేర్పించడం వల్ల పిల్లలు మానసిక, శారీరక, సాంఘీక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని సర్పంచ్ స్వాతి, సూపర్‌వైజర్ రమాదేవిలు తెలిపారు. 2,3 సంవత్సరాల పైన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని విద్యతో పాటు ఉదయం ఉడికించిన గుడ్లు, మధ్యాహ్నం భోజనం, 3 గంటలకు మురుకులను ఇస్తారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మ ఎంబర్ పి.శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, టీచర్ విజయలక్ష్మి, వజ్రమ్మ, బి.గోవిందమ్మ, మంగమ్మ,



నాగజ్యోతి, సునీత, అండాలు, పిల్లలు,, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య పుట్టినరోజు సందర్భ అందించిన మజ్జిగను మండలంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి డా.సురేష్‌కుమార్, సభ్యులు సూర్యం, ఇమ్మడి వెంకటేశ్వర్లు, డా.రమేష్, సుందర్, గిరిగౌడ్, కందుకూరి లక్ష్మయ్య, కిష్టునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 6:*

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటేనే భవిష్యత్‌లో పేదవావారికి విద్య అందుతుందని శ్రీనాధపురం సర్పంచ్ బొప్పని విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడెం ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చింతగూడెం పాఠశాల పదవ తరగతిలో వందశాతం ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలో ఇళ్లు, ఇళ్లు తిరిగి



విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గద్దం శ్యాంప్రసాద్, యండీ పాషా, సాగర్ల సత్తయ్య, దూసరి మధు, ఈగల లింగయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహిళ క్రీడాకారులపై లైంగికదాడికి పాల్పడిన బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్ట్ చెయ్యాలి

### -సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ

మోత్కూరు (ప్రభాతవార్త):
మహిళ క్రీడాకారులను లైంగికంగా వేధింపులకు గురిచేసిన, బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు టౌన్, సుందరేయ్య కాలనీలో జరిగిన మహిళ సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను భారత రేజింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి, ఎంపీ బాధ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, మహిళ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడటం క్రూరత్వం అన్నారు. ఎఫ్ఐఆర్ ఆధారంగా అరెస్ట్ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని, ప్రపంచానికి చాటి చెప్పే, క్రీడాకారులను, ఎంతో గొప్పగా గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారికి జరిగిన అవమానానికి గత నెల రోజులుగా, మహిళ రేజర్లు పోరాటం చేస్తూ, దేశం కోసం అహర్నిశలు శ్రమించి, సాధించిన, పథకాలను గంగా నదిలో వదవేసేందుకు మహిళ యోదులు పూనుకున్నా, మోదీ సర్కార్, స్పందించకపోవడం దారుణమని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి, బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను భారత రేజింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి ఎంపీ బాధ్యతల నుండి తప్పించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా యోధుల పోరాటానికి మద్దతుగా, సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు, మానవ హక్కుల సంస్థలు, విద్యార్థులు, యువత ముఖ్యంగా అన్ని వర్గాల మహిళలు, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరి అంజమ్మ, గుండు లక్ష్మి, అలువెల, శోభ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్, బీర్ల ఐలన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఇదిరా గాంధీ చౌరస్తా నుండి వివేకానంద చౌరస్తా వరకు భారీగా ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనంతరం గుట్టలో ఐలయ్యని కలిసి శుభాకాంక్షలు చెప్పి, సన్మానించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి

మోత్కూరు (ప్రభాతవార్త):
పిల్లలు లేని దంపతులు పిల్లలను దత్తత తీసుకోవడం కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లయితే పిల్లలను దత్తత తీసుకోవచ్చును అని మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి పో-నిక్ కవిత దాచారంలో దత్తతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాతృత్వం ఒక వరం అందుకు దత్తత మరో మార్గం అని, పిల్లలు లేని దంపతులు దత్తత కోసం దరఖాస్తు ఎలా చేసుకోవాలో దత్తత ప్రక్రియ కోసం వారికి కావలిసిన సాధారణ ధృవీకరణ పత్రాలు అయిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, జనన ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, వివాహ నమోదు ధ్రువీకరణ మొదలగు ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఎవరు అక్రమ దత్తతకు పాలపడొద్దని, ప్రతి ఒక్కరు చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని, ప్రస్తుతం దత్తత అందరికీ అందుబాటులో ఉండే విధంగా సులభతరంగా ఉందని తెలియజేశారు. పిల్లలు లేని దంపతులు పిల్లల కోసం చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడవద్దని, దత్తత పేరుతో పిల్లలను అమ్మడం



కొనడం చట్ట రీత్యా నేరమని, పిల్లలు లేని దపంతులు దత్తత ప్రక్రియ ద్వారా మాతృత్వాన్ని పొందవచ్చని తెలియజేశారు. పిల్లలు లేని దంపతులు చట్ట విరుద్ధంగా పిల్లలను తీసుకొని ఆ తర్వాత చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవడం వల్ల ఎంతో మనోవేదనకు గురి అవుతారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ రాజ్యం, నర్మద, ఏఎన్ఎం కమ్ముస్సిస తదితరులు పాల్గొన్నారు.

## రూ.50వేల విలువ గల శవపేటిక బహూకరణ

మోత్కూరు (ప్రభాతవార్త):



పాలడుగు గ్రామ నివాసి కందికట్ల రామచంద్రయ్య, బులక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు, కందికట్ల వీరాస్వామి, వెంకటేష్, గణేష్, నరేష్, మనుమరాండ్లు గ్రామ ప్రజల ఉపయోగార్థం రూ.50వేలు విలువగల శవపేటికాను గ్రామపంచాయతీకి బహూకరించడం జరిగింది. వీరి కుటుంబానికి గ్రామసర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, గ్రామ పెద్దలు, వార్డు నెంబర్లు, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంధర్భంగా ఆర్జీత్రీ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న టకిరే శంకర్

రామగిరి-(ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సంధర్భంగా పలు రంగాల్లో ఉత్తమ ఉద్యోగులకు ముఖ్యులచే ఉత్తమ అధికారులుగా, ఉత్తమ ఉద్యోలుగా అవార్డులు అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే సింగరేణి రాత పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సంపాదించి పలు ఏరియాల్లో వివిధ ఉన్నతమైన పదవులు అలంకరించి ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆర్జీత్రీ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా టకిరే శంకర్ సెంట్రల్‌ఫంక్షన్,కార్పొరేట్ కొత్తగూడెంలో డైరెక్టర్ పిఅండ్‌పి వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సంధర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న టకిరే శంకర్ ను జిఎంలు ఆర్జీత్రీ,ఏపిఎ మరియు పీఓ,ఓసిపిటు మేనేజర్ లు అభినందనలు తెలిపారు. తన శ్రమను గుర్తించి తనకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడంలో సహకరించిన సింగరేణి యాజమాన్యానికి అవార్డు గ్రహీత శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందుగుల ఇటుకబట్టీలో వలస కార్మికుడి మృతి

మాడ్గులపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త
ఇటుకబట్టీలో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు మృతి చెందిన సంఘటన మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కైగూరి నరేష్ తెలిసిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన వదనమాజీ (57) గత ఐదు నెలలుగా మండల పరిధిలోని ఇందుగుల గ్రామ సమీపంలోనిరామవరపు మహదేవయ్య ఇటుకబట్టీలో కూలీ పనిచేస్తూ అక్కడే స్థిర నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం రోజు వారీగా ఇటుక బట్టీలో పనికి వెళ్లిన వదనమాజీ మధ్యాహ్నం పని ముగించుకొని ఇంటికి వచ్చి నిమ్మరంస కలిపి ఇవ్వమని తన భార్యతో చెప్పగా ఆమె నిమ్మరసం కలిపి ఇచ్చింది. నిమ్మరసం తాగిన వదనమాజీ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. భార్యకుమారుడు ఇటుక బట్టీ యజమాని సహాయంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించి వైద్యులు 3 గంటల సమయంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్యతోపాటు నలుగురు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. మృతుని భార్య పణమాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గంగ దేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి: దొంతిరెడ్డి వెంకటరెడ్డి

వేములపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త
యాదవుల ఆరాధ్య దైవం గంగదేవమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని రావులపెంట గ్రామపంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో గంగదేవమ్మ పండుగ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మతల్లి గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషంగా ఆయురారోగ్యాలతో కలిసి మెలసి ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామ దేవతల పండుగలతో గ్రామంలో ఐక్యతభావం పెరుగుతుందన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వేములపలిల ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు, వేములపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎన్ఎస్‌పి క్యాంపు దుర్గానగర్, తిమ్మారెడ్డిగూడెం అంగన్వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలన్నారు. పిల్లలకు అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం అందించడంతోపాటు చిన్నారుల ఎదుగుదలకు తోడ్పతున్నారన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, టీచర్ల నిర్మల, ఆయా లింగమ్మ, చిన్నారుల తల్లులు గాయత్రి ఉష, అనూష, శిరీష మాధవి పాల్గొన్నారు.

# ఘనంగా తుర్కపల్లి మండల కేంద్రంలో బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరల నుండి బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయని సేవ అనేకం చేశారని, సుమారు 150పైగా గ్రామాలకు వాటర్ ప్లాంట్లు ఇచ్చారని, ప్రపంచమే బయపడే కరోనా మహమ్మారి టైంలో ప్రతి గ్రామానికి వెళ్లి పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాలు చేసుకుంటూ నిత్యం ప్రజల మధ్య తిరుగుతున్నడు, ఇంకా అనేక సేవలు చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు.

**అదేవిధంగా ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షుడు ఎలాగల రాజయ్య జన్మదిన వేడుకలు**





అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎలాగల రాజయ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహనబాబు, సర్పంచ్ బిచ్చు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి డోంకేనా వెంకటేష్, కార్యదర్శి పవన్‌రాజ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అసద్ బీగ్, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సరిత, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, టౌన్ అధ్యక్షులు సోమల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్టీ సెల్ బానోత్ వినోద్ నాయక్, మండల నాయకులు మైపాల్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌నాయక్, గ్రామ అధ్యక్షులు వల్లపు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకలు శ్రీశైలం, పసుల సత్యనారాయణ, వెంకటేష్, మహేష్, వినోద్, నరేష్; నర్సిమా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పారిశ్రామిక వేత్తగా గోవిందరావు

పెన్‌పహాడ్, జూన్ 6, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెదిన కొండమీది గోవిందరావుకు ఉత్తమ పారిశ్రామిక వేత్తగా అవార్డు దక్కింది ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డును మంగళవారం అందుకున్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు, ప్రజలకు సేవలు అందిస్తునందుకు గానే ఈ అవార్డు దక్కింది ఈ సందర్భంగా తోటి మిత్రులు, బందువులు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, గోవిందరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి హరే రామ నామ జప భజన

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో పూజ భజన విశేష కార్యక్రమాలకు హాజరవుతున్న చిన్నారులకు దాత నాళ్ల శేఖర్ పద్మ దంపతులు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తూ వారిలో ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తున్నారు. ప్రతి సోమవారం రాత్రిఇ జరిగే శతకోటి హరే రామ నామ జప భజన కార్యక్రమానికి హాజరవుతున్న విద్యార్థులకు వారి చదువుకు అవసరమయ్యే వస్తువులను నాల్ల శేఖర్ దంపతులు ప్రోత్సాహకంగా అందిస్తూ కార్యక్రమానికి హాజరయ్యే పిల్లల సంఖ్యను పెంచుతున్నారు. పెన్నులు, పెన్సిల్, బ్యాగులు, టీ కప్పులు ఇలా అనేక వస్తువులను భజనకు హాజరైన విద్యార్థులకు నల్ల శేఖర్ దంపతులు అందించడం పట్ల నిర్వాహకుల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దీంతో భజనకు హాజరయ్యే విద్యార్థుల సంఖనఓయ వార వారానికి పెరిగిపోతూ వస్తుంది. విద్యార్థులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పిల్లలతో ఆధ్యాత్మిక, సేవా భావన



పెంపొందడం పట్ల చదువుతోపాటు క్రమశిక్షణ అలవరుతోందని బావి, భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అందుతాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజలకు ఉపయోగ లేని డ్రైనేజీ నిర్మాణం

పెన్‌పహాడ్, జూన్ 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో ప్రధాన రహదారి వెట ఉపాది హామీ నిధులు పది లక్షలతో ఇటీవల నిర్మించిన డ్రైనేజీ ప్రజలకు ఉపయోగం లేకుండా ఉందని కాంగ్రెస్ మండల నాయకులు దొంగరి గోపి ఆరోపించారు. మంగళవారం మండలంలోని లింగాల గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. డ్రైనేజీ లెవెల్ లేకుండా అడ్డదిడ్డంగా నిర్మించడతో పాటు వరద ఉధృతి తగిన విధంగా నిర్మించకుండా మధ్యలోనే డెడ్ యండ్‌తో ముగించారని తెలిపారు. ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని సంబంధిత అధికారులు, నాయకులు పట్టించుకోకపోవడ విడ్డురంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అదికారులు, నాయకులు స్పందించి డ్రైనేజీని పరిశీలించి వరద వచ్చినప్పుడు వాటర్ పంపింగ్ చేసి బయటకు పంపెలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# కారు, టీవీఎస్ వాహనం ఢీ -ఇద్దరు మృతి, కారు దగ్ధం

తుర్కపల్లి ప్రభాతవార్త:

కారు, టీవీఎస్ వాహనాన్ని ఢీ కొట్టడంతో ఇద్దరు మృతి, కారు, టీవీఎస్ వాహనం రెండు దగ్ధమైన సంఘటన తుర్కపల్లి మండల వెంకటాపూర్ గ్రామశివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం నమిలే గ్రామానికి చెందిన భువనగిరి మైసయ్య, ఎర్ర శంకరయ్య ఇద్దరు టీవీఎస్ వాహనంపై నమిలి నుండి వెంకటాపూర్ గ్రామానికి వస్తుండగా అదే సమయంలో హైదరాబాదు నుండి యాదగిరిగుట్టకు వెళ్తున్న ఎర్టిగా కారు ఢీ కొట్టడంతో భువనగిరి మైసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయలైన ఎర్ర శంకరయ్యను భువనగిరి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించే సమయంలో మృతి





చెందాడు. కారు, టీవీఎస్ వాహనం ఢీకొట్టడంతో కారు, టీవీఎస్ వాహనం రెండు పూర్తిగా చెలరేగి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలిసిన ఫైర్ ఇంజన్ వాహనం మంటలు అరిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘువేందర్ గౌడ్ తెలిపారు.

# బిఆర్ఎస్ సభ్యత భీమా చెక్కు అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి మృతి చెందడం జరిగింది. సైదిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉడడంతో పార్టీ సభ్యత భీమా నుండి మంజూరి అయిన రూ. 2లక్షల చెక్కును మంగళవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, గంగారం రమేష్, పోలేపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా చెరువు పండుగను విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఊరూరా చెరువు పండుగను విజయవంతం చేయాలి మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి జినుకుల శ్యాంసుందర్ రోరారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఊరూరా చెరువు పండుగల నిర్వహణకు ఏఈవోలు,



పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన ప్రతి గ్రామంలో చెరువు పండుగను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు,పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజ నరసయ్య 14వ వర్ధంతి

రాజాపేట ప్రభాతవార్త:



మండంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నరసయ్య 14వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెద్ద కుమారుడు ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ రాజాపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్, తాళ్లపల్లి రాజ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

తుర్కపల్లి ప్రభాతవార్త:



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని దుర్గేశ్వరి, ఎస్ఐ రాఘువేందర్ గౌడ్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని మణికంఠ విత్తనాల షాపులకు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను, ప్యాకింగ్ లేని లూజు విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం రికార్డులను, సీడ్స్‌ను పరిశీలించారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయ శాశ్వత చైర్మన్, విశాఖ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ జెపి రావు, సర్పంచి చిలుక అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఆలయంలో పుణ్యాహవచనం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. బుధవారం ఉదయం 11.15 నిమిషాలకు వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ జెపిరావు, సర్పంచి చిలుక అంజిబాబు, కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు, నక్క తిరుపతిబాబు, వట్టిమల్ల రవి, నీరటి శ్రీనివాస్, డాక్టర్ శంకర్, నక్క లక్ష్మణ్, బద్దం భాస్కర్‌రెడ్డి, ముదం హన్మాండ్లు, బాణాల మల్లారెడ్డి, పుల్కం రవి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా రఘుపతిరావు నియామకం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లయన్స్ క్లబ్ రుద్రంగి మాజీ అధ్యక్షులు లయన్ గడప రఘుపతిరావు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా నియమించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రంగి ఈ మూడు లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత ఉన్నట్లు తెలిపారు. గత 7 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపుగా రుద్రంగి లయన్స్ క్లబ్ నుండి జోన్ చైర్మన్‌ను ఎన్నిక చేసినట్లు తెలియజేశారు. ఇట్టి నియామకం చేసిన 320జి లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ హన్మాండ్ల రాజిరెడ్డికి లయన్ గడప రఘుపతిరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రఘుపతిరావును తీపిరెడ్డి వెంకటరెడ్డి, దేవేందర్, హీరోజీ తదితరులు అభినందించారు.

## చెరువుల పండుగను వైభవంగా జరపాలి

### - ఎంపీపీ పడగల మానస

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను వైభవంగా జరుపుకోవాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. గురువారం రోజున దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. గ్రామంలో ఆటలు, పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డీజేలు ఏర్పాటు చేసి, పోచమ్మ బోనాలు తీయాలని తెలిపారు. ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు లచ్చాలు, సూపరింటెంట్ విజేందర్‌రెడ్డి, మండల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో నిర్వహించే లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు లెక్కింపులో పాల్గొంటారని తెలిపారు.

## రాజన్న ఆలయంలో విషాదం..

### - క్యూలైన్‌లో గుండెపోటుతో మహిళ మృతి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ రాజన్న ఆలయంలో విషాదం చోటుచేసుకుంది. స్వామివారి దర్శనం కోసం వెళ్తున్న మహిళ గుండెపోటుతో కుప్పకూలింది. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లింగాపూర్‌కు చెందిన లక్ష్మి(53) అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారమే రాజన్న సన్నిధికి చేరుకుంది. అయితే సోమవారం రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో దర్శన భాగ్యం కాలేదు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లోకి వెళ్లే క్రమంలో క్యూలైన్ ముందే ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందింది. ఆలయం వద్ద ఎలాంటి ప్రాథమిక చికిత్స కేంద్రాలు లేవంటూ భక్తురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## ఫిష్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ

**వేములవాడ, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 8వ తేదీన మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహణ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు ఫిష్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక సంగీత నిలయంలో కౌన్సిలర్‌లు, పట్టణ నాయకుల సమక్షంలో పోస్టర్ విడుదల చేశారు.

## మూలవాగును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణ మూలవాగును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నాయకులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలవాగు మురికి కాలువగా మారిందని ముక్కుకు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. పక్కనే చిల్డ్రన్ పార్కు ఉన్నదని చిన్న పిల్లలకు దుర్వాసన వస్తుందని ప్రభుత్వానికి ముందు చూపు లేదని, ఈ స్థలాన్ని కలెక్టర్ దీనికి సంబంధించిన అధికారులు సందర్శించి పరిశీలించాలని పైప్‌లైన్ ద్వారా మురికి నీరు దూరంపోయే విధంగా చూడాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇది పూర్తి చేస్తామన్నారు. పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పాలకులు దీనిని పూర్తిగా పరిష్కరించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పిల్లల కోసం ఇంకా ముందడుగు వేస్తారని చిన్న పిల్లల ఆరోగ్యం చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముడికె చంద్రశేఖర్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్, నాగుల విష్ణుప్రసాద్, వస్తాద్ కృష్ణ, నాగుల మహేష్, వనపర్తి శంకర్, కొనకాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో కథలాపూర్ వాసులు

**కథలాపూర్, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లోని మహిళా సంఘ సభ్యులు తెలంగాణ పారిశ్రామిక ఉత్సవంలో పాల్గొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులచే తయారు చేసిన పలు రకాల ఉత్పత్తుల స్టాల్స్ ప్రదర్శన నిర్వహించారు. వీటిలో కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన చిగుర్ల స్వప్న, యమున మహిళ సంఘ సభ్యురాల్లు గార్మెంట్ యూనిట్ స్టాల్‌లో నైటీలు, కంప్యూటరీ ఎంబ్రాయిడీ వర్క్స్, మగ్గం వర్క్స్ సంబంధించిన వస్త్ర డిజైన్‌లు ప్రదర్శించారు. దుబ్బాక రేఖ మహిళ సంఘ సభ్యురాల్లు పిండి వంటల స్టాల్ ఏర్పాటు చేసి, అందులో చకినాలు, లడ్డులు, అరిసెలు, గారెలు వంటి వండి పదార్థాలు ప్రదర్శించారు. ఈ రెండు స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, అడిషనల్ కలెక్టర్ మంద మకరంద, ఎస్పీ భాస్కర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్మెన్ దావ వసంత, డీఆర్‌డీఓ కుందారపు లక్ష్మీనారాయణలతో పాటూ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీయం నరహరి, సీసీలు అంజయ్య, రమేష్, అశోక్, విజయనిర్మల, వీఏలు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల పెంపకం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలో పర్యావరణ దినోత్సవం, ఐబి కాలనీ ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి. ఖ నియుద్దీన్ జన్మదిన సందర్భంగా కాలనీలో 10మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని, మొక్కలు నాటడం ద్వారా కాలుష్యం తగ్గి వర్షాలు సంవృద్ధిగా పడుతాయన్నారు. తన జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్రమ్, నవీన్‌కుమార్, అనీల్, పవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో సంజయ్ పర్యటన

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని 3వ వార్డులోని సాయిరాంపుర కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ పర్యటించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలైన పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పాటూ పలు పథకాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని, కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్లు, మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ సాయిని రవీందర్, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పసిపాపలా సాదాల్సిందే

చండూరు/గట్టుప్పల,6జూన్,ప్రభాతవార్త:

గట్టుప్పలకు చెందిన శాంతి దయనీయ పరిస్థితి ఎవరికైనా కంట తడిపెట్టిస్తుంది. ఆ గ్రామానికి చెందిన సామల అంజయ్యకు ముగ్గురు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తె శాంతి , డిప్లీ,బిఈడి పూర్తి చేసింది.చేనేత వృత్తి చేసుకునే అంజయ్య తన కుమార్తెల వివాహం చేసి అత్తవారింట్లకు పంపించాడు.పదహారేళ్ల క్రితం వివాహమైన పెద్ద కుమార్తె శాంతికి రెండేళ్లకే పాప జన్మించింది.ఆ తరువాత ఆమె ఆరోగ్యంలో అనూహ్య మార్పు వచ్చింది. ఇంటి మెట్లు ఎక్కలేని విదంగా కాళ్లు చచ్చుబడిపోయాయి.క్రమంగా శరీరమంతా శక్తి లేకుండా అవడంతో వైద్యులను సంప్రదించారు. వారు పరీక్షించి కండరాల క్షీణత వ్యాధిగా నిర్ధారించారు. ఈ వ్యాధికి మందులేదు అని చెప్పడంతో నాలుగేళ్లక్రితం పుట్టింటికి చేరింది. తల్లి ఆమెకు సపర్యలు చేస్తుండగా, ఆమెను విధి చిన్నచూపు చూసింది. రెండేళ్లక్రితం తల్లికి కరోనా సోకి నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. భర్తకు దూరమై, తల్లి మరణించి కుమిలిపోతున్న శాంతికి వృద్ధాప్యంలో ఉన్న తండ్రి ఆసరాగా నిలిచాడు. తల్లి తండ్రి తానేఅయి శాంతిని కంటికిరెప్పలా కాపాడుకుంటున్నాడు.వృద్ధాప్యంతో ఉన్న అంజయ్య కన్నతల్లిని,



కన్నబిడ్డను పోషించలేక పేదరికంతో ఇబ్బందులు పడుతున్నాడు. హైదరాబాద్‌కు చెందిన వి2 హెల్ప్‌యు సేవా సంస్థ వ్యవస్థాపకుడు కర్నాటి శ్రవణ్‌కుమార్ వారి దయనీయ పరిస్థితి తెలుసుకుని స్పందించారు. మంగళవారం గట్టుప్పల్‌లో శాంతిని పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నందున ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని స్వయం ఉపాధి చేసుకునేలా ప్రోత్సహించి ల్యాప్‌టాప్ అందజేస్తానని ప్రకటించారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 6 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శం చుకొని తరించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యు లు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 301వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వ పరిపాలన దిశగా పరిపసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 301వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజలా సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు నర్సాపురం గ్రామ నివాసులు రమిడి మొహనెవరెడ్డి, నిలా బాలయ్య, ఐరేణి రాజు, నాలపక కర్నాకర్, అమరెందర్, చల్లురిచిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, కలకుట్ల కొమురయ్య, కటకం నగేష్, కటకం శివ, కొండం నర్సింహులు, కలకుంట్ల వెంకటేశం, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బల్ల నరహరి, గణపురం నర్సింహులు, శ్యామల పరమేష్, గొరెంకల సత్యనారాయణ, లెల్లపటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, చెన్న అమర్, లెల్లపాటి నర్సి రెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండలం ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాలలో జెఏసి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి పారిశ్రామిక రంగాలు రెండు కళ్ళు లాంటివి

### -శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ క్రై, జూన్ 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందిందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతవరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం రెండు కళ్లలాంటివి అన్నారు. దేశానికి దిక్సూచిగా తెలంగాణలోని పారిశ్రామిక రంగం నిలిచిందన్నారు. ప్రపంచంలోనే పేరు గాంచిన పలు



కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రి కెటిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, విరామం లేకుండా నిత్యం పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీలో సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. మిర్యాలగూడనియోజకవర్గంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావును గెలిపించాలని గుత్తా కోరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో 9ఏళ్లలో రాష్ట్రానికి 23వేల పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు 17 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్ కోసం 45 ఎకరాల 30 గుంటల భూమిని వెంకటాద్రిపాలెంలో సేకరించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 26 ఎకరాల 24 గుంటల స్థలాన్ని ప్లాట్లు ఏరియాగా అభివృద్ధి చేసి 100 ప్లాట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , జెడ్‌పిఫ్లోర్‌లీడర్ రాంరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, డిఎఒ రాధ, మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), గుడిపాటి శ్రీనివాస్, గార్లపాటి మల్లయ్య, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఇండియన్ సిమెంట్స్ హెచ్ఆర్ మేనేజర్ జగన్‌మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగార్జునాచారి, పూనాటి లక్ష్మీనారాయణ, గుడిపాటి సైదులుబాబు, సాధినేని శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి

### -సోషల్ మీడియా ద్వారా కేంద్రం చేసిన అభివృద్ధిని వివరించండి

### -బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ భారతిబెన్‌ధీరుభాయ్‌సియాల్



భువనగిరి, ప్రభాతవార్త :

ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వివరాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ భారతిబెన్ ధీరుభాయ్ సియాల్ పిలుపునిచ్చారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బిజేపీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం మంగళవారం భువనగిరి పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ .. దేశంలో 56 ఏళ్లలో జరగని అభివృద్ధి ప్రధానం నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిందని తెలిపారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే అగ్రగామిలో ఉంచారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేసిన తొమ్మిదేళ్ళ అభివృద్ధిని సోషల్ మీడియాలో కార్యకర్తలు వాట్స్‌యాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో బిజేపీ ప్రభుత్వం రావాలంటే సోషల్ మీడియా కార్యకర్తలు బాగా కష్టపడాలని కేంద్ర సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచిని వివరిస్తూ పోస్టులు పెట్టాలన్నారు. నరేంద్ర మోడీ అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వాటిని గడపగడపకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్న నేపథ్యంలో 16లక్షల మంది కార్యకర్తలు ఆ పనిలో నిమగ్నమై ఉన్నారని భారతిబెన్ ధీరుభాయ్ అన్నారు. భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా వివేకానందుడు కన్న కలలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎందరో మహావీరులు స్వాతంత్య్ర సమరయోధుల జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నామని అన్నారు. సుభాష్‌చంద్రబోస్ వల్లభాయ్ పటేల్ లాటి నాయకులను గుర్తు చేసుకోవడంలో భారత్ ఆజాద్‌కు అమృత్ మహోత్సవములు విగ్రహాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఆర్థికంగా దెబ్బతిన్నాయని, ఒక మన దేశం మాత్రమే ఆర్థికంగా నిలదొక్కుగలుగుతుందని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత వైపు చూస్తున్నాయని, ఏ దేశం కూడా మన వైపు కన్నెత్తి చూడడానికి ధైర్యం సాహసించలేకపోతున్నారని, ఇది నరేంద్ర మోడీ నాయకత్వ గొప్పదనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యాంసుందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, నార్ల నర్సింహారావు, పాశం భాస్కర్, పడమటి, జగన్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.